కర్నూలు | నంద్యాల
వార్త
28 ఏప్రిల్, 2025 సోమవారం పేజీలు 4


# భక్తులతో మల్లన్న క్షేత్రం.. కిట..కిటా..!



**శ్రీశైలంప్రాజెక్టు,ఏప్రిల్27, ప్రభాతవార్త :**
అష్టదశ జ్యోతిరి ్లంగ క్షేత్రమైన శ్రీశైలం మహాపుణ్యక్షేత్రం ఆదివారంనాడు భక్తులతో క్యూలైన్లన్ని కిటకిటాలాడింది. భక్తులతో శ్రీగిరిక్షేత్రమంత జనసందోహంతో నిండు కుంది. భక్తులు పెద్ద సంఖ్యలో శ్రీశైలంకు తరలివచ్చారు. ఈక్రమంలోనే శ్రీశైలం రహదారులన్ని వాహనాలతో కిక్కిరిసిపో యాయి. అదే విధంగా శ్రీశైలంకు చేరుకున్న భక్తులు ఎంతో భక్తిశ్రద్దలతో ముందుగా తమ మ్రొక్కులను తీర్చుకునేందుకు పాతళగంగలో పుణ్యస్నానాలు అచరించి తలనీలాలు సమర్పిస్తూ తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం కోరకు క్యూలైన్ల వద్దకు చేరు కుంటున్నారు. ఈ నేపధ్యాంలోనే ఆలయ పురవీదులన్ని భక్తుల సందడి నెలకో ంది. ఈక్రమంలోనే ఆలయ క్యూలైన్లన్ని నిండి పోవడంతో మల్లన్న దర్శనం భక్తులకు అలస్యంగా సాగుతుంది. ఎక్కడ చూసి భకు ్తలు కిక్కిరిసిపోయారు. మల్లన్న దర్శనబాగ్యం కొరకు వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా దేవస్థానం కార్యనిర్వహణాదికారి యం. శ్రీనివాసరావు ఏర్పాట ్లపై అధికారులను ఎప్పటికప్పుడు అడిగితెలుసుకున్నారు.

## రైతులకు వ్యవసాయ పనిముట్లను పంపిణీచేసిన మంత్రి ఎన్ఎండి.ఫరూక్

**నంద్యాల, ఏప్రిల్ 27, ప్రభాతవార్త ప్రతినిధి**
నంద్యాల పట్టణంలోని వ్యవసాయమార్కెట్‌యార్డు ఆవరణలంఒ యాంత్రీకరణ పథకం ద్వారా మంత్రి ఎన్ఎండి. ఫరూక్, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డితులసిరెడ్డి, నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎ ఒడి. ఫిరోజ్ రైతులకు వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి. ఫరూక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వ వ్యవసాయరంగానికి ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. అనంతరం గోస్పాడు, నంద్యాల రైతులకు విత్తనపు గొర్రు, రోటవేటర్లు, తైవాన స్ప్రేయరు ్లు, బ్యాటరీ స్ప్రేయర్లు, కల్టివేటర్లు రైతులకు అందజేశారు. భవిష్యత్తులో రైతులకు రాయితీపై మరిన్ని యంత్రపరికరాలు అందజేస్తామన్నారు. అలాగే జొన్నల క కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా వ్యవసాయాధికారి మురళీక్రిష్ణ, నంద్యాల ఎడిఎ రాజశేఖర్, సివిల్‌సప్లయి డిఎం రాజునాయక్, మార్క్‌ఫెడ్ డిఎం హరినాథరెడ్డి, గోస్పాడు ఎఒ స్వప్నికారెడ్డి, నంద్యాల ఎఒ ప్రసాదరావు, నంద్యాల, గోస్పాడు మండలాల ఎఇఒలు, అగ్రికల్చర్ అసిస్టెంట్లు, టిడిపి గోస్పాడు మండల కన్వీనర్ విశ్వనాథరెడ్డి, డిసి చైర్మన్ చాబోలు ఇలియాస్, నంద్యాల ఎంపిపి ప్రభాకర్, రైతులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# ఇలాంటి ఫలితాలొస్తే.. ఇక్కడ చదువులెందుకు..!?

- పది పరీక్షల్లో ఎపిలోనే లాస్టు ఉత్తీర్ణతతో..
- కోడుమూరు జడ్పీ పాఠశాల
- ప్రధానోపాధ్యాయులు,అద్యాపక బృందం పొరపాట్లే..!
- కొరవడిన జిల్లా ఉన్నతాధికారుల పర్యవేక్షణ ..!
- 24 శాతంతో ఉత్తీర్ణత



**నాడు కోడుమూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలల్లో చదివిన విద్యార్థులు పది పరీక్షలల్లో జిల్లా స్థాయి ర్యాంకులే గాక .. స్టేట్ ర్యాంకులు అందించిన ఘనత ఈ పాఠశాలకున్నాయి. ఇంతటి ఘనకీర్తి ఉన్న ఈ పాఠశాల విద్యార్థులు చూపే స్ఫూర్తి చదువుతో పాటు ఆటల్లో కూడా మంచి ప్రావీణ్యం చూపి జాతీయ స్థాయిల్లో ను అత్యంత ప్రతిభా పాటవాలను ప్రదర్శించి కోడుమూరుకు దేనిలోను సాటిరారనే చరిత్రను ఇప్పటికీ మరువలేమనే చెప్పాలి. అంతటి ఘనత ఉన్న ఈ పాఠశాలకు నేడు ఇటు చదువులే గాక ఆటలల్లో కూడా రాణించలేని స్థితి నెలకొనడం విచారకరం.**

**కోడుమూరు,ఏప్రిల్ 27, ప్రభాతవార్త ః**
ఇటీవల పది పరీక్షల్లో మొత్తం ఈ పాఠశాల నుంచి 144 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా వీరిలో కేవలం 35 మ ంది మాత్రమే ఉత్తీర్ణులై 24 శాతంతో గట్టెక్కి .. ఈ శాతం రాష్ట్రంలోనే అత్యంత తక్కువ శాతం నమోదు చేసుకున్న పరిస్థితి నెలకొంది. ఇలాంటి పరిస్థితి ముసు పెన్నడూ లేదు. ఇలాంటి పరిస్థితి రావడంతో విద్యార్థుల తల్లిదండ్రులంతా ఇంతటి ఘోరమైన శాతంతో ఉత్తీర్ణులైతే ఇక్కడ తమ పిల్లలను ఇక్కడ ఎందుకు చదివించాలని .. ఇక్కడున్న అద్యాపక బృందంపైన, జిల్లా ఉన్నతాధికారులపైన పెదవిరుస్తున్నారు. ఇలాంటి పరిస్థితులు రావడానికి ఇక్కడున్న అద్యాపక బృందం పొరపాట్లే తమ పిల్లలు చదువులో రాణించ లేక పోయారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతే గాక ఇదే పాఠశాలల్లో పని చేసే ప్రధానోపాధ్యాయుడు తైముస్సీసా ్స మండల విద్యాశాఖాధికారిగా కూడా పనిచేస్తున్నా ఇంతటి తక్కువ స్థాయిలో ఉత్తీర్ణత శాతం రావడం సిగ్గుచేటు. అదే విధంగా ఇంతటి ఘోరమైన శాతం వచ్చిన ఉత్తీర్ణతకు జిల్లా ఉన్నతాధికారుల పర్యవేక్షణలు కొరవడడం వల్లే తమ పిల ్లలు ఇంతటి ఘోరమైన ఉత్తీర్ణత శాతంను తీసుకొచ్చారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.
ప్రభుత్వ పాఠశాలల్లో అడుగంటుతున్న విద్యా ప్రమాణాలు ః కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ స్థాయి నుంచి విద్యా ప్రమాణాలను పెంచేందుకు కోట్లాది రూపాయలతో ప్రభుత్వ పాఠశాలలకు ప్రతి ఏటా వ్యయం చేస్తున్న విషయం తెలిసిందే. అయితే పాఠశాలల్లో విద్యార్థులకు అందించాల్సి న సదు పాయాలు, వసతులు, సౌకర్యాలు కల్పిస్తున్నా పరీక్షల సమయాలల్లో విద్యార్థులు చదువులల్లో అనుకున్న స్థాయిలో ఉత్తీర్ణత శాతం తీసుకురావడం లేదనే విమర్శలను పాలక ప్రభుత్వాలు మూటకట్టుకుంటున్నాయి. పాఠశాలల్లో సమస్యలను పరిష్కరించే శ్రద్దతో పాటు ఇక్కడ చదువులు చెప్పే అద్యాపకులపై కూడా మార్పులు తీసుకొస్తే తప్ప ఆశించన ఫలితాలు రావనేది స్పష్టమవుతోంది. అందుకే అటు వైపు నుంచి మార్పులు తీసుకురావాలని విద్యార్థులు తల్లిదండ్రులు కూటమి ప్రభుత్వాని ్న కోరుతున్నారు.
**స్థానికంగా ఉండని అద్యాపకులు – కొరవడిన ప్రత్యేక తరగతుల నిర్వహణ ః**
నాడు ఇక్కడ చదువులు చెప్పే అయ్యా వార్లంతా స్థానికంగా ఉండే వారు . ఆ పరిస్థితులు నేడు లేవు. దీంతో ఇక్కడ చదువులు చేప్పేందుకు వచ్చే అయ్య వార్లంతా కర్నూలు నుంచి రావడంతోనే తమ పిల్లలంతా చదువుల్లో రాణించలేక పోతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. గతంలో పది పరీక్షల సమయంలో అద్యాపక బృందాలు విద్యార్థు లకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ విద్యాప్రమాణాలను పెంచేవారన్నారు. ఏది ఏమైన కోడుమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో వచ్చిన ఉత్తీర్ణతపై జిల్లా ఉన్నతాధికారుల వైఫల్యాలు ఉన్నాయనేది స్పష్టమైంది.

## పిడుగు పడి గడ్డివాము దగ్ధం



**ఎమ్మిగనూర్ రూరల్ ఏప్రిల్ 27 ప్రభాతవార్త:**
పిడుగు పడి గడ్డివాము దగ్ధమైన ఘటన మల్కా పురం గ్రామంలో జరిగినది. ఆదివారం ఎమ్మిగ నూర్ మండల మల్కాపురం గ్రామంలో ఉన్నట్టు ఒడి ఒక్కసారిగా ఈదురు గాలులు ,ఉరుములు మెరుపుల పెద్ద శబ్దముతో పిడుగు పడి బోయ లక్ష్మణ్‌కు చెందిన గడ్డివాము పూర్తిగా కాలిపో యింది. దాదాపు 50 వేల రూపాయలు ఆస్తి నష్టం జరిగినట్లు ఆయన తెలిపారు. దయవుంచి ప్రభుత్వమే ఆదుకోవాలని ఆయన కోరారు.

## పిడుగుపడి వ్యక్తి మృతి

**క్రిష్ణగిరి,ఏప్రిల్27, ప్రభాతవార్త :**



మండల పరిదిలోని కటారుకొండ గ్రామానికి చెందిన బోయశ్రీని వాసులు (52) ఆదివారం పిడు గుపడి మృతిచెంది నాడు. కుటుబసభ్యులు తెలిపిన వివరాల మేరకు సాయింత్రం ఈదురు గాలులు మెరుపులతో కురిసిన వర్షం పడింది. మృతుడు పొలం దగ్గర పనిచే సుకుంటు ఉన్నాడు. హఠాత్తుగా వర్షం వస్తుండంతో తలదాచుకోవడానికి పొలంలో ఉన్న చెట్టుక్రింద నిలచున్నాడు. అప్పుడే హఠాత్తుగా పిడుగు పడటంతో అక్కిడికక్కడే మృతి చెందాడు. ఈయన ఇలా అకాల మృత్యువాత పడటంతో మండల టి.డి.పి అధ్యక్షుడు కటా రుకొండ మద్రిశ్రీరాములు వారి కుటుంబానికి ప్రగాఢసానుభూతిని తెలియ జేశారు. మృతుడు టి.డి.పిలో చురుకైన కార్య కర్తగా పనిచేసేవాడన్నారు. మృతుడి కుటుంబ సభ్యులకు పార్టి తరుపున ఎన్నివిధాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

## అకాల వర్షాలు.. జాగ్రత్త

**: రాగల 4,5 రోజుల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు**
**: ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**
**కర్నూలు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :**



వాతావరణ శాఖ సూచనల ప్రకారం రాగల 4,5 రోజుల్లో జిల్లాలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఉరుములతో కూడిన వర్షం కురిసే సమయంలో పిడుగులు పడే అవకాశం ఉన్నందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెట్ల కింద, బహిరంగ ప్రదేశాలలో ఉండకూడదని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. పొలాల్లో పనిచేసే రైతులు, బహిరంగ ప్రదేశాల్లో పని చేసేవారు, రైతులు, పశువుల కాపరులు, గొర్రెలు కాపరులు సురక్షిత భవనాల్లోకి వెళ్లాలని కలెక్టర్ సూచించారు. అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని, ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# నంద్యాల జిల్లాలో పలు ప్రాంతాల్లో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్

**- సరైన ధృవపత్రాలు లేని 49వాహనాలు, 18 క్వార్టర్ బాటిళ్లు, 50లీటర్ల నాటుసారా సీజ్**
**నంద్యాల, ఏప్రిల్ 27, ప్రభాతవార ్త ప్రతినిధి**
నంద్యాల జిల్లా ఎస్పి అధిరాజ్‌రాణాసింగ్ ఆదేశాలమేరకు నేరనివారణ, శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా నంద్యాల జిల్లాను నేరరహిత జిల్లాగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి ఆదివారం తెల్లవారు ఝామున జిల్లాలోని పలు ప్రాంతాలోల కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా రౌడీషీటర్లు, నేరచరిత్రగలవారు, అనుమానితుల ఇళ్లలో సోదాలు నిర్వహించి నాటుసారా, అక్రమమద్యం, సరైన



ధృవప త్రాలు లేని వాహనాలను సీజ్ చేశారు. అనంతరం పోలీసు అధికారులు మాట్లాడుతూ చట్టవ్యతిరేక కార్యక లాపాలకు దూరంగా ఉండాలని తెలియజేస్తూ పోలీసుల ఆదేశాలను బేఖాతరు చేస్తే అలాంటివారిపై చట్టప్రకారం కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
**కార్డెన్ అండ్ సెర ్చ పోలీస్‌స్టేషన్‌వారీగా వివరాలు:**
నంద్యాల జిలా ్ల కేంద్రంలో త్రీటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని దేవనగర్‌లో సరైన ధృవపత్రాలు లేని 49వాహనాలను సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌సె ్పక్టర్లు సుధాకరెడ్డి, ఇస్మాయిల్, కంబగిరిరాముడు, ఎస్‌ఐలు పాల్గొన్నారు. ఆత్మకూరు పట్టణ ఇన్‌స్పెక్టర్ రాముడు సిబ్బంది సహాయంతో ఎబిఎంపాలెం, గొల్లపేట, కొట్టలచెరువు ప్రాంతాల్లో కార్డెన్‌సెర్చ్ నిర్వహించారు. 20లీటర్ల నాటుసారాయిని సీజ్ చేసి ఒకరిపై కేసు నమోదుచేశారు. నందికొట్కూరులో అర్బన్ సిఐ ప్రకాష్ సిబ్బంది సహాయంతో షికారిపేటలో కార్డెన్‌సెర్చ్ నిర్వహించి 30లీటర్ల నాటుసారాను సీజ్ చేసిఇ 500లీటర్ల బెల్లపుఊటను ధ్వంసం చేశారు. నందికొట్కూరు రూరల్ సిఐ సుబ్రమణ్యం, ముచ్చుమర్రి ఎస్ఐ, సిబ్బంది లక్ష్మాపురం గ్రామంలో కార్డె ్డన్ అండ్ సెర్చ్ నిర్వహించి 18క్వార్టర్ విస్కి బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా కార్డెన్ సెర్చ్ చేసిన ప్రాంతాల్లో ప్రజలతో సమావేశాలు ఏర్పాటుచేసి ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల ్పడితే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్డెన్ అండ్ సెర్చ్ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు.

## చింతలపల్లి గ్రామానికి శాశ్వత మంచినీటి సమస్య పరిష్కారం..

**మిడుతూరు ఏప్రిల్ 27 ప్రభాతవార్త:**
మండలంలోని చింతలపల్లి గ్రామానికి నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయ సూర్య చొరవతో శాశ్వత మంచినీటి సమస్య పరిష్కారమైందని మాజీ సర్పంచ్ రెడ్డి వారి వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. నీటి సమస్య గ్రామాల పేర్లు చెప్పాలంటే మొదటి స్థానంలో చింతలపల్లి గ్రామం ఒకటి. ఈ గ్రామంలో పశుసంపద ఎక్కువ. ఈ గ్రామస్తులు తాగునీటి సమస్య తో తీవ్ర ఇబ్బందులు పడేవారు. గ్రామానికి దూర ప్రాంతాల నుండి ఎద్దుల పనులపై ట్యాంకర్లు ఏర్పాటు చేసుకొని నీటిని సరఫరా చేసుకునేవారు. కొన్ని సందర్భాలలో సమీపంలోని కుందు వాగు నీరు కూడా ఉపయోగించు కునేవారు. అయితే పూర్తిస్థాయిలో తాగునీరు ఇబ్బందులు ఎదుర్కొనేవారు అయితే ఈ సమస్యను వెంకటేశ్వర రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి గ్రామానికి తాగునీటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. గ్రామ పరిధిలో తాగునీరు బోరు వేయడానికి అవకాశం లేదు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే మిడుతూరులో ఓ ప్రాంతంలో తన సొంత నిధులతో బోరు వేసి చింతలపల్లి గ్రామానికి పైపుల ద్వారా మీరు తరలించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దీంతో ఎమ్మెల్యే ఆదివారం చింతలపల్లి గ్రామానికి నీరు సరఫరా చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీంతో చింతలపల్లి గ్రామానికి శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారమైంది. గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో సంవత్స రాలుగా చింతలపల్లి గ్రామానికి తాగునీటి సమస్య పట్టిపీడిస్తుందని దాన్ని దృష్టిలో పెట్టుకొని బోరు వేసి పైపుల ద్వారా గ్రామానికి నీరు తరలించడం జరిగిందన్నారు. ఇక్కడి నుండి గ్రామానికి ఎలాంటి నీటి కొరత ఉండదని ఎమ్మెల్యే చెప్పారు. అదేవిధంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా తువ్వ జయమ్మ రెండు లక్షల ఇరవై రెండు వేలు, చింతలపల్లి గ్రామానికి చెందిన అయ్యగారి నాగేంద్రకు 83 వేల విలువగల చెక్కులను ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాదరెడ్డి, మాజీ సర్పంచ్ రెడ్డివారి వెంకటేశ్వర రెడ్డి, వంగాల శివరామిరెడ్డి, సర్పంచ్ గని రమణమ్మ, రోళ్ళపాడు స్వామి రెడ్డి,పలచాని మహేశ్వరరెడ్డి, సర్వోత్తమ రెడ్డి, సుధాకర్ రెడ్డి, ఇంతియాజ్, శివరామిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# కనుమరుగైన 12 మఠాలు.. మిగిలింది ఒక్కటే..!?

- శ్రీశైలం పాదయాత్రలో కీలకదశగా నిలచిన ప్రాంతం చరిత్రకు బయట
- వెంకటేశ్వరస్వామి, చెన్నకేశవస్వామి భూములు స్వాహా
- చరిత్రగా చెబుకునే మఠం భూములు ఏమైయ్యాయి
- శ్రీశైలం జగదుర్గమఠం మాత్రమే ఆత్మకూరులో మిగిలింది
- ఈ మఠాలలో పూర్వం భక్తులకు విశ్రాంతా, ఆహార దాన్య కేంద్రాలుగా నిలిచేవి
- ప్రభాతవార్త పాఠకులకు ప్రత్యేక కథనం

**ఎన్నో శతాబ్దాల కాలం నుంచి.. ప్రస్తుతం ఈరోజు వరకు శ్రీశైలానికి కర్నాటక, మహారాష్ట్ర భక్తులు ఉగాది మహాశివరాత్రి పర్వదినాలలో బ్రహ్మరాంభిక దేవి, మల్లికార్జున స్వామి దేవస్థానం సమక్షంలో అమ్మవారుల ఆశీర్వాదం కోసం..సుదూరా ప్రాంతాల నుంచి పాదయాత్రగా తరలి శ్రీశైలం చేరుకునేవారు. అయితే శ్రీశైలానికి 45కిలో మీటరుల దూరంలో ఉన్న ఆత్మకూరు ప్రాంతాని ముఖ్యమైన విశ్రాంతి కేంద్రంగా బావించేవారని చరిత్ర కారులు పేర్కొంటున్నారు. అయితే ఈ ప్రాంతానికి సంబంధించిన చరిత్ర శాసనాలు ఇప్పటి వరకు లభ్యం కాలేదు. భక్తుల కథనాలు, వృద్దుల స్మృతులు కొంత మందికి చరిత్ర పరిశోదకుల ప్రాంతంగా గత వైభవాని ప్రతిభింబిస్తున్నాయి. చరిత్ర కారుల ప్రకారం ఆత్మకూరు ప్రాంతంలో పూర్వం 12 మఠాలు ఉండేటేవి, కానీ ప్రస్తుతం శ్రీశైలం జగదుర్గమఠం ఒకటి మిగిలింది. ఈ మఠాలు కనుమరుగు కావడానికి కారకులు ఎవరు ఎందుకు దేవాదాయశాక అధికారులు గుర్తించలేక పోతున్నారు..!**

**ఆత్మకూరు,ఏప్రిల్26,ప్రభాతవార్త:**
శతాబ్దాల కాలంలో రాజులు పరిపాలించిన శ్రీకృష్ణదేవరాయులు పరిపాలనలో దైవ భక్తి కోసం ఎంతో మంది పవిత్రమైన ప్రదేశాలలో పుణ్యస్నా నాలు చేసి తమ ప్రయాణం పాదయాత్రగా కొనసాగించే వారు. చరిత్రగా చెప్పే నల్లమల అటవీ మార్గంలో ఎన్నో చరిత్రకారులు చూసే రాజుల పరిపాలనలు ఉన్నప్పటికి వాటి శాసనాలు మాత్రమే కనుమరుగు అవుతున్నాయి. ప్రస్తుతం ఈ మఠాలు ఎక్కడా ఉన్నా వాటి ఆచూకి ఏమైంది మఠం మాత్రమే మిగిలి ఉందని తెలుస్తుంది. ఈ మఠాలలో అప్పట్లో భక్తులకు విశ్రాంతి, ఆహార దాన్యాలుగా ఉండేవి స్థానికులు చెబుకొన్తున్నారు. వేల భక్తులు శ్రీశైలానికి వెళ్లే దారిలో ఆత్మకూరులో బస చేసి ఉదయం కొనేరులో స్నానం చేసి సమీ పంలోని దేవాలయాలలో పూజలు చేసి ఆత్మశాంతి పొందేవారు. ఆసాంఖ్యక భక్తులకు నీటి కొరత ఎదురువడంతో ఎకర వీస్తర్ణంలో కొనెరు కట్టిం చారని చెప్పేవారు. శివాలయం, చెన్నకేశ వాల యం, రామాలయం, హనుమాను ఆలయం, నందిఆలయం అనేక దేవాలయాలు ఉన్నట్లు దేవదాయశాఖ ఘనంకాలు చెబుతున్నాయి. అప్పట్లో ఈ మఠాలకు దేవదాయకు సబంధించిన మాన్యం భూములు ఉండేవని వారి వాదన కానీ ఈ భూములు ఆచూకి ఎక్కడా ఎవరి చేత వినియోగంచబడుతునది అనే విషయం తెలియక దేవదాయశాక అధికారులు గందరగోళంలో నెలకొన్నారు.
**వెంకటేశ్వరస్వామి, చెన్నవకేశవస్వామి భూముల ఆస్తుల చరిత్రలు ఎక్కడా..?**
చరిత్రకు ఆధారాలు తవ్వితే ఈ ప్రాంతానికి ఉన్న గౌరవం దాని ప్రాచినత మరింత వెలుగులోకి



రాగలదని వ రి శో ధ కు లు అభిప్రాయ పడుతున్నారు. శాసనాలు లేని వలన ప్రభుత్వ గుర్తింపు ఆలస్యం అవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆత్మకూరు ప్రాంతంలోని కృష్ణాపురంగ్రామంలో వెంకటేశ్వరస్వామి మాన్యం వందల ఎకరాలు నేటికి కనుమరుగు అయిందని భక్తులు వాపోతున్నారు. ఆత్మకూరు పట్టణంలో చెన్నకేశవస్వామి భూములను కొందరు కబ్జా చేసుకోని ఏకంగా దేవదాయశాఖ రికార్డులను తారుమారు చేసి హైకోర్టులో జరుగుతున్న కేసులు పెండింగ్‌లో ఉండగానే రెవెన్యూశాఖలో అధికారుల అండదండలతో తాత్కాలిక సంఘాలతో చెన్న వకేశమాన్యం భూములను కబ్జా చేసుకోవడానికి వతస్తు పలికారు. దేవాలయ భూములను కాపాడాల్సి న అధికారులే విచ్చలవిడిగా చేయడంతో నేడు 12 మఠాలు ఉండాల్సి న ప్రదేశంలో కేవలం ఒక మఠం మాత్రమే మిగిలిపోవడానికి కారణాలు ఏమిటో తెలియాల్సి ఉంది.
ఆత్మజ్ఞాన పుష్పాలు వికషించే పవిత్రక్షేత్రం ఆత్మకూరు...

• వివరాలు 2లో

## ప్రమాదపుటంచుల్లో శ్రీశైల ముఖద్వారం..?

**పొంచిఉన్న ముప్పుకు భాధ్యులేవరు..!?**



**శ్రీశైలం ప్రాజెక్టు,ఏప్రిల్27, ప్రబాతవార్త**
అష్టదశ శక్తి పీఠం, ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలం మహా పుణ్యక్షేత్రంకు కూతవేటు దూరంలో రమారమి 3కీలోమీటర్ల దూరంలో ఉన్న ముఖ ద్వారంకు ప్రమాదం ఏమైన పొంచి ఉందా..? ప్రమాదపుటంచుల్లో ముఖద్వారం చేరువలో ఉందా ..? అన్న సందేహాలు రేకెత్తుతున్నాయి. హైదరబాద్ నుండి శ్రీశైలంకు చేరాలన్నా, విజయవాడ, కర్నూలు, నంద్యాలల నుండి శ్రీశైలం చేరాలన్నా మొదటగా ముఖద్వారం దాటి శ్రీశైలంకు చేరాల్సి ఉంది. ఈ క్రమంలోనే రోజుకు శ్రీశైలం మల్లన్న దర్శనర్థాం వచ్చే వాహానాలు వందల సంఖ్యాల్లో రాకపోకలు ఉంటుంటాయి. అయితే ప్రతి వాహానం ఈ ముఖద్వారం క్రింది నుండి వెళ్లాల్సి ఉంటుంది. ఈ ముఖద్వారం నిర్మాణం జరిపి ఏన్నో ఏండ్ల తరబడి కావడంతో పరిస్థితిని క్షేత్రస్థా యిలో పరిశీలిస్తే శిధిలవ్యవస్థకు చేరినట్లుగానే దర్శనమిస్తుంది. గోపురం పై బాగం పెచ్చులూడి పగుళ్లను తలపిస్తుంది. ముఖద్వారంకు పై బాగానా ఇనుప రాడ్లు బయటపడి తమ బలహీనతను తెలియపరుస్తుంది. శ్రీశైలక్షేత్రంకు నిత్యం భక్తులు, విఐపిలు, వివిఐపిలు ఈ రహదారి గుండానే ప్రయాణం చేయాల్సి ఉంటుంది. ముఖద్వారం అనేది బలంగా ఉందా...? బలహీ నంగా ఉందా..? అనే అంశంపై దేవస్థానం ఇంజనీరింగ్ అధికారులు దాని నాణ్యతను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే కాని అసలు విషయం బయటపడేది. ముఖద్వారం పరిస్థితిని చూస్తే వర్షా కాలం ప్రారంబమైతే ఎ సమయంలో ఎటువంటి ప్రమాదం జరుగవచ్చునోన్న ప్రమాద ఘంటికలు మ్రోగుతాయేనన్న అనుమానం కలుగకతప్పదు. అనుకోని రితిలో ఏదైన ప్రమాదం జరిగే సమయంలో ఏమైన వాహనాల మీదా కాని, రాకపోకల్లో భక్తుల మీదా కాని, ప్రజల మీదా కాని కూలితే ప్రాణ నష్టం జరిగితే...? భాద్యులేరనేది, ఎవరిని నిందించిన ఫలితం సూన్యంగా ఉంటుంది. ఏది ఏమైనప్పటికిని శ్రీశైలం దేవస్థానం అధికారులు పగుళ్లతో దర్శనం ఇస్తున్న ముఖద్వారం పరిస్థితిని పరిశీలించి మరమత్తు పనులు ఏమైన చేయాలా...? లేక శిధిలవ్యవస్థకు చేరువలో ఉంటే ఇంకా ఏమైన అదనపు పనులు చేసే ్త బాగుంటుందా....? అనే విషాయాలపై సమాలోచన చేసి పరిస్కార మార్గం చూపితే బాగుంటుందని మల్లన్న భక్తుల కొరుతున్నారు.

# కూటమి ప్రభుత్వం రాకతో.. మత్స్యకారుల దశ తిరిగింది

- ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు వేట నిషేధ సమయంలో రూ.20వేలు సాయం విడుదల
- 1,29, 178 మంది మత్స్యకారుల కుంటుంబాలకు రూ. 259 కోట్ల లబ్ది
- ఆలూరు టిడిపి ఇంచార్జి వీరభద్రగౌడ్



**ఆలూరు రూరల్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త**

ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు వేట నిషేధ సమయంలో ఆర్థికసాయం రెట్టింపుచేసి రూ.259కోట్లను విడుదల చేసి 1,29,178 కుటుంబాలకు లబ్దిచేకూర్చారని ఆలూరు టిడిపి ఇంచార్జి వీరభద్రగౌడ్ అన్నారు. ఆదివారం ఆలూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వీరభద్రగౌడ్ మాట్లాడుతూ మత్స్యకార గ్రామాలకు గ్రామాలు టిడిపికి అండగా నిలబడ్డాయన్నారు. వెనుకబడిన వర్గాలసంక్షేమం తెలుగుదేశం ధ్యేయంగా ముందుకు సాగుతున్నదని కితాబునిచ్చారు.సముద్రంలో వేట నిషేధ సమయంలో మత్స్యకారులు ఇబ్బందులు పడకుండ ఆర్థికసాయం చేయాలని టిడిపి నిర్ణయించిందన్నారు.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వేట విరామసమయంలో మత్స్యకారులకు ఆర్థికసాయాన్ని రూ.10వేల నుంచి 20వేలకు పెంచారన్నారు. .ప్రజలందరికీ సంక్షేమం అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. గత పాలకులు షిప్ ఆంధ్ర పేరుతో రూ.300కోట్లు ఖర్చుపెట్టామని చెబుతుండగా ఒక మత ్స్యకారుని కుటుంబమైన బాగుపడిందా అన్న ప్రశ్నలు ప్రస్తుతం ఉదయిస్తున్నాయన్నారు. 2014లో తొలిసారిగా తెలుగుదేశం ప్రభుత్వం వేట నిషేధ సమయంలో మత్స్యకార కుటుంబాలకు భృతిని ప్రవేశపెట్టిందని గుర్తుచేశారు. 2014-2019 మధ్య మత్స్యకారుల సంక్షేమం కోసం రూ.788కోట్లు తెలుగుదేశం ప్రభుత్వం వ్యయం చేసిందన్నారు. అలాగే వలలు, పడవలు, ఐస్‌బాక్సులను అప ్పట్లో అదనంగా అందజేసిన అంశాన్ని గుర్తుచేశారు. . రాష్ట్రంలో 68,396మంది మత్స్యకారులకు నెలనెలా ఫెన్షన్లు అందజేస్తున్నామ న్నారు. మత్స్యకారుల చేపలవేట సమయంలో మరణిస్తే రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తున్నామన్నారు. వేటకు వెళ్లే బోట్లకు లీటర్ డీజిల్‌పై రూ.9 సబ్సిడీ ఇస్తున్నామని వీరభద్రగౌడ్ వివరించారు.

**చేపల ఎగుమతుల్లో ఎపి టాప్:** రాష్ట్రంలో 555 మత్స్యకార గ్రామాలుండగా చేపల ఎగుమతుల్లో మన రాష్ట్రం ముందు వరుసలో ఉందని వీరభద్రగౌడ్ అనా ్నరు. దేశంలో ఉత్పత్తయ్యే మత్స్యసంపదలో 29శాతం మన రాష్ట్రం నుంచే ఉంటోందన్నారు. ఎపి నుంచి 32శాతం మత్స్యసంపద ఎగుమతులు సాగుతున్నాయని తెలిపారు. మత్స్య ఉత్పతుల ద్వారా 16.50లక్షల మందికి ఉపాధిలభిస్తోంద న్నారు. చేపల పెంపకం వల్ల ఎన్నో లాభాలున్నాయని, ప్రజల ఆరోగ్యానికి చేపలు తినాలన్నారు. మనుషుల్లో తెలివితేటలు, పిల్లల మెదడు చురుకుగా పనిచేయాలంటే చేపలు తినాలని వీరభద్రగౌడ్ సూచించారు. ఆలూరు మండల కన్వీనర్ అశోక్‌యా దవ్, ఎబిసి చైర్మన్ నగరడోన క్రిష్టప్ప, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ గుమ్మనూరు నారాయణ, హంపయ్య, రాంనాథ్‌యాదవ్, తిమ్మయ్య, ఉచ్చిరప్ప, మాజీ ఎంపిటిసి చెన్నంగినరస్ప, టిడిపి నాయకులు, పాల్గొనా ్నరు.

# ఎన్‌హెచ్‌ఆర్సీ మహిళా డైరెక్టర్ కె ఉమా మహేశ్వరీ ఎంపిక

**కొలిమిగుండ్ల, ఏప్రిల్ 27, ప్రభాతవార్తః**



కొలిమిగుండ్ల మండలంలోని ఎన్‌హెచ్‌ఆర్సీ చైర్మన్ ఆర్‌కె కంబగిరి స్వామి ఆదివారం మాట్లాడుతూ జాతీయ మానవ హక్కుల పరిరక్షణ కమిషన్ ఎన్‌హెచ్‌ఆర్సీ రాష్ట్ర మహిళా డైరెక్టర్‌గా అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణానికి చెందిన కె ఉమామహేశ్వరీని ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర మహిళా డైరెక్టర్‌గా ఎంపికైన ఉమామహేశ్వరీకి శుభాకాంక్షలు తెలియజేస్తు భారత రాజ్యాంగంలోని చట్టాలను భారత దేశ పౌరులకు అవగాహన కల్పించేవిధంగా సర్వమానవ హక్కుల పరిరక్షణలో భాగంగా రాజ్యాంగంలోని మహిళా హక్కులను సమానంగా పొందేందుకు అవగాహన కల్పిస్తు మహిళల సంరక్షణ పరిరక్షణలో భాగంగా మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను, దాడులను అరికట్టెవిధంగా బాల్య వివాహాలను అరికట్టెవిధంగా అవగాహన కల్పించడంలో ఎన్‌హెచ్‌ఆర్సీసి సంస్థ విభాగాల చైర్మన్లు, డైరెక్టర్లు, సభ్యులు వాలంటీర్లు విధులు నిర్వహిస్తున ్నట్లు ఆయన ఈసందర్భంగా తెలియజేశారు.

# ఉగ్రదాడి హేయమైన చర్య

**చాగలమర్రి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త**



పల్గాహం ఉగ్రదాడి హేయమైన చర్యఅని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని వరల్డ్ హుమన్ రైట్స్ నేషనల్ మైనార్టీ సెల్ కన్వీనర్, ఆల్ -ఖైర్ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు మౌలానా అబ్దుల్ మజీద్ అరీఫ్ అన్నారు. ఆదివారం ఆయన చాగలమర్రిలో విలేకరులతో మాట్లాడుతూ పర్యాటకులపై జరిగిన దాడిని ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. ఈ దాడిలో అమాయకులైన 26మంది పర్యాటకులు మృతిచెందడం అత్యంత బాధాకరమన్నారు. ఈ దాడితో ప్రతి భారతీయుడి రక్తం మరుగుతుందన్నారు. మృతిచెందిన వారికి సంతాపం తెలుపుతూ గాయపడ్డవారు త్వరగా కోలుకోవాలని దేవుని ప్రార్థిస్తున్నామని ఆయన తెలిపారు.

# కనుమరుగైన 12 మఠాలు.. మిగిలింది ఒక్కటే..!?

(మొదటి పేజీ తరువాయి ) :

భావనాశీ నదీ పావన్యా, ఉత్తరే శోభతే స్మృతా కురుకుల్లా జగద్వంద్యా, తస్యాం దేవ్యాం నిత్య పూజితా!! వీరభద్ర:ప్రాచదిక్సో నల్లకల్వా నృసింహాక: పశ్చిమే నందికేశశ ్చ తిష్టతి దివ్యవిగ్రహా: ఏతత్స ర్వమధ్యస్థా భూమిరేనా తపోమ ఆత్మజ్ఞాన ప్రసూనానాం స్థలీ నామ్నా ఆత్మకూర్యకా॥ ఉత్తర దిశలో పవిత్ర భవనాశిని నది ప్రవహిస్తుండగా అదే దిశలో కురుకులదేవి ఆలయం భక్తులకు శరణ్యంగా వెలుగుతుంది. తూర్పున వీరభద్రుడు దక్షిణాన నల్లకాల్వ లక్ష్మినరసింహుడు, పరమడ దిక్కున నందీశ్వరుడు ఆలయ రూపంలో ఉన్నారు. ఈ దిక్పరిణామాల మద్యనున్న భూమి తప్పసుతో నిండినది. అదే ఆత్మజ్ఞాన పుష్పాలు వికసించే పవిత్ర క్షేత్రం ఆత్మకూరు అనే పేరుతో చరిత్ర కారులుగా నిలచింది. శతాబ్దాల కాలం నుంచి ఈ ప్రాంతంలో మునులు, ఋషులు, ఎందరో రాజులు పరిపాలన చేసిన చరిత్ర ఆత్మకూరు ప్రాంతానికి నిలచిందని చెప్పవచ్చు. ఏదిఏమైన్నప్పటికి కనుమరుగుతున్న మఠం భూములను, దేవదాయశాఖ భూములను మాన్యం భూములను సంరక్షణ చేయాల్సి న బాధ్యత అధికారులపై ఎంతైన ఉంటుందని పలువురు భక్తాదులు వాపోతున్నారు. ఆత్మకూరు ప్రాంతంలో ఇప్పటికే చెన్నకేశవస్వామి మాన్యం భూములు కబ్జా చేసి ఎదెచ్ఛగా ఆక్రమణలు చేసుకుంటూ వెళ్తూన్న అధికారులకు తెలిసి తెలియన్నట్లు వ్యవహరించడం విడ్డూరం. వెంకటేశ్వరస్వామి భూములు కనుమరుగు అవుతున్న విషయం పై దేవదాయశాఖ చర్యలు తీసుకుంటుందో లేదో వేచి చూద్దాం.

ఈ విషయంపై ఆత్మకూరు దేవదాయశాఖ ఈఓ కార్తీక్‌ను ప్రభాతవార్త చరవాణి ద్వారా వివరణ కోరగా... ఆత్మకూరు ప్రాంతంలో 12 మఠాలు ఉండాల్సి న్నప్పటికి అవి ఎందుకు కనుమరుగు అయ్యాయని ప్రశ్నించగా వాటిపై దృష్టి సారించి పూర్తి వివరాలు వెల్లడిస్తామని ప్రభాతవార్తకు చరవాణి ద్వారా ఆత్మకూరు దేవదాయశాఖ ఈఓ కార్తీక్ తెలిపారు. చెన్నవకేశవస్వామి, వెంకటేశ్వరస్వామి మాన్యం భూములు కబ్జాలకు గురవుతున్న విషయాని ఈవో దృష్టికి తీసుకెళ్లగా గతంలో చెన్నవకేశవస్వామి మాన్యం భూములు వేలం పాటలో వేయడం జరిగిందని తెలిపారు. ఇరువర్గాల మద్య వివాదస్పదంగా ఉన్న ఆత్మకూరు పట్టణంలో ఓ సర్వే నెంబరు భూమిపై వివాదస్పదంగా హైకోర్టులో కేసు ఉందని సూచించారు. అయితే రెవెన్యూ అధికారులు, దేవాదాయశాఖ అధికారులు కోర్టులో జరుగుతున్న కేసుకు పాసుపుస్తకాలు ఎలా ఇచ్చారని ప్రశ్నించగా నేను అందుబాటులో లేను తర్వాత వచ్చి పూర్తి వివరాలు వెల్లడిస్తానని తెలియజేశారు.

# డాక్టర్ రవికృష్ణను సత్కరించిన నంద్యాల ఐఎంఎ



**నంద్యాల టెక్కె, 27 ఏప్రిల్, ప్రభాతవార్త:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరుపున రాష్ట్రస్థాయి కందుకూరి పురస్కారంను అందుకున్న డాక్టర్ గుర్రాల రవికృష్ణను నంద్యాల ఐఎంఎ తరుపున ఆదివారం ఘనంగా సన్మానించారు. నంద్యాల పట్టణం మధుమణి నర్సింగ్‌హోంలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ రవికృష్ణను నంద్యాల వైద్యులు పూలమాలలు, జ్ఞాపికలతో సత్కరించి అభినందించారు. ఈసందర్భంగా డాక్టర్ సహదేవుడు, డాక్టర్ మధుసూదన్‌రావులు మాట్లాడుతూ కళారాధన సంస్థ ద్వారా డాక్టర్ రవికృష్ణ సామాజిక చైతన్యం కలిగించే సాంఘిక నాటకాలు, పద్య పౌరాణిక నాటకాలు, బాలలలో సామాజిక స్పృహ పెంచడానికి బాలల నాటికలు అనేకం రూపొందించి వందలాది ప్రదర్శనల ద్వారా నంద్యాల కళా వైభవాన్ని రాష్ట్ర, దేశవ్యాప్తంగా తీసుకెళ్లడం జరిగిందన్నారు. 2017లో ఉగాది పురస్కారం, 2018లో కళారత్న హంస పురస్కారం అందుకున్నారని డాక్టర్ రవికృష్ణ నేతృత్వంలో నంద్యాలకు దాదాపుగా 20నంది పురస్కారాలను తీసుకురావడం జరిగిందన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక కందుకూరి రంగస్థల రాష్ట్రస్థాయి పురస్కారం డాక్టర్ రవికృష్ణకు అందించడం నంద్యాలకు గర్వకారణమన్నారు. డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ కళారాధన సంస్థను 2000 సంవత్స రంలో ప్రారంభించడం జరిగిందని 25వసంతాలు పూర్తి చేసుకున్న కళారాధన రజతోత్స వ వేడుకల్ని ఏడాదంతా నిర్వహించదలచామని తెలిపారు. కళారాధన కార్యక్రమాలకు గత 25సంవత్స రాలుగా నంద్యాల వైద్యులు అందించిన సహకారం మరువలేనిదన్నారు. ఈకార్యక్రమంలో వైద్యులు వసుధారాణి, పనిల్‌కుమార్, రాజశేఖర్, బచ్చు సత్యనారాయణ, ఓబులరెడ్డి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం రాష్ట్ర కార్యదర్శిపై అనుచిత వ్యాఖ్యాలు చేసిన రఘురామకృష్ణం రాజును బర్తరఫ్ చేయాలి




**కొత్తపల్లె, ఏప్రిల్ 27, ప్రభాతవార్తః** ఉండి నియోజకవర్గంలోని రాజుపాలెం అల్లూరిసీతారామరాజు కాలనీలో పేదల గుడిసెలను కూల్చివేస్తే పేదలకు అండగా నిలిచిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావుపై అనుచిత వ్యాఖ్యాలు చేసిన స్థానిక ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు డిప్యూటి స్పీకర్ పదవికి పనికిరాడని ఆయనను వెంటనే ఎమ్మెల్యే డిప్యూటి స్పీకర్ పదవులను బర్తరఫ్ చేయాలని సిపిఎం మండల కార్యదర్శి ఎన్ స్వాములు, సీనియర్ నాయకులు ఎస్ సంజీవరాయుడు డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని సింగరాజుపల్లె గ్రామంలో సిపిఎం మండల కమిటీ సమావేశం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రఘురామ కృష్ణం రాజు తమ నియోజకవర్గంలో దాదాపు వేయ్యిమంది పేదల ఇళ్ళను నిర్ధాక్ష్యణ్ణంగా కూల్చివేసి రోడ్డున పడేశారని ఆ పేదలను సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బృందం పరామర్శించి వారికి అండగా నిలిచింది. సహించలేని రఘురామ కృష్ణం రాజు తన హోదాను మరిచి మదమెక్కిన అహంకారంతో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావుపై అసభ్యపదజాలాన్ని ఉపయోగించి అనుచిత వ్యాఖ్యాలు చేయడం తగదన్నారు. పూటకోక పార్టీ మార్చి బ్యాంకులకు వందల కోట్లరూపాయలు ఎగ్గొట్టి కేసులను ఎదుర్కొంటున్న దొంగ రఘురామ కృష్ణంరాజు ప్రజా సమస్యలపై పోరాడుతున్న నిజాయితీకి మారుపేరైన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావును కమ్యూనిస్టులను విమర్శించేస్థాయి రఘురామ కృష ్ణంరాజుకు లేదన్నారు. పేదలకు అండగా నిలవాల్సి న ప్రభుత్వం పేదల ఇళ్ళను కూల్చివేయడం అంటే కంచె చేను మేసినట్లు ఉందన్నారు. ప్రభుత్వ స్థలాల్లో రఘురామకృష్ణం రాజు అతని బంధువులు పెద్ద పెద్ద బంగ్లాలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు అక్రమంగా నిర్మించుకుంటే వాటి జోలికి వెళ్లని అధికారులు పేదల ఇళ్ళను మాత్రం కూల్చడానికి రావడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం దాసు, పి ఏసన్న, జి దాసు తదితరులు పాల్గొన్నారు.

# రకరకాల పసిరికలకు ఆధునిక వైద్యం అందించడమే ఆశయం

: ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమం

: ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ ఎం. సాయి కుమార్, ఎండి ,గ్యాస్ ఎంట్రాలజీ




**ఆత్మకూరు ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** ఆధునిక వైద్యరంగంలో రకరకాల పసిరికలతో సమస్యలు ఎదుర్కొంటున్న రోగులకు సరైన వైద్య సేవలు అందించే విధంగా వైద్యులు ముందుకు రావాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆత్మకూరు డివిజన్ ప్రముఖ వైద్యులు గోవిందుల రాజు పేర్కొన్నారు ఆదివారం పట్టణంలోని చక్రం హోటల్లో ఏర్పాటుచేసిన సిఎంఇ, కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథులుగా డాక్టర్ ఎం. సాయికుమార్ గ్యాస్ సెంట్రాలజీ ఎండి కర్నూల్ వైద్యులు హాజరయ్యారు ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేటు వైద్యులు హాజరై ప్రొజెక్టర్ ద్వారా పసిరికల వైద్య విధానం పై అవగాహన కల్పించారు రకరకాల తో పసిరికలు ముదిరి ఎంతోమంది చిన్నపిల్లల నుంచి పెద్దవారి వరకు ఈ సమస్య ఎదుర్కొంటూనే ఉన్నారని గుర్తు చేశారు వైద్యులు సరైన పరీక్షలు నిర్వహించి పసిరికలకు ఆధునిక వైద్యరంగంలో వైద్యం అందిస్తే ప్రాణాలు కాపాడిన వారు అవుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ శ్రీకాంత్ ట్రెజరర్ వంశీధర్ సింగ్ ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ రాయుడు బైర్లూటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ పవన్ కుమార్ ప్రభుత్వ వైద్య అధికారిని డాక్టర్ ప్రసన్నలక్ష్మి తో పాటు ప్రైవేటు హాస్పిటల్లో వైద్యులు తదితరులు పాల్గొన్నారు

# ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిష్టించాలి



**ఆదోని ఏప్రిల్ 27 ప్రభాతవార్త :**

విద్యార్థి కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అవరోధించవచ్చని ఆదోనిఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి అన్నారు. ఆదివారం ఆదోని పట్టణంలో పదవ తరగతి ఫలితాలలో టాపర్ రంజాన్ భాష,మాబి దంపతులకు చెందిన సాలెమ విద్యార్థిని 597, శ్రీనివాసులు, పరమీల దంపతులకు చెందిన జయకిరణ్ అనే విద్యార్థి 596 మార్కులు సాధించాడు.వారిని ఎమ్మెల్యే శాలువా కప్పి అభినందించారు. ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతితో పాటు ముందు ముందు కూడా మంచి ర్యాంకులు సాధించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాసులు కిడ్డీస్ పాఠశాల కరస్పాండెంట్ కేశవ నారాయణరెడ్డి, సిఆర్పి మల్లికార్జున, ఉపాధ్యాయులు రాజు, నాగరాజ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

# భక్తులతో కిటకిటలాడిన దేవరగట్టు

**హోళగుంద ఏప్రిల్ 27 ప్రభాతవార్త :**



రాష్ట్రంలోని ఎంతో ప్రసిద్ధిగాంచిన దేవరగట్టులో ఆదివారం అమావాస్య పురస్కరించుకొని భక్తులతో కిటకిటలాడింది సందర్భంగా దేవరగట్టు శ్రీ మళమాల్లేశ్వర స్వామి వారికి అభిషేకం బిల్వ అర్చన బండారు అర్చన అమ్మా వారికి కుంకుమ అర్చన ఆకు పూజ తదితర విశేష ప్రత్యేక పూజలు చేపట్టినట్లు అర్చకులు పంప స్వామి మహేష్ స్వామి పూజలు అన్నారు శ్రీ మాల మల్లేశ్వర స్వామి దర్శనం కోసం చిన్నరాలు కుంకుమ బండారు మెట్లకు అట్టిస్తూ గిరి పైకెక్కారు వచ్చిన భక్తులకు దేవరగట్టు ఆలయ కమిటీ తరఫున అన్నదాన కార్యక్రమం చేపట్టారు

# గ్రంథాలయంలో 40 రోజులు సమ్మర్ ఓరియెంటేషన్ ప్రోగ్రాం

– విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి – గ్రంథాలయాధికారిణి కె.సుజాత

ఆదోనిలీగల్, ఏప్రిల్27, ప్రభాతవార్త; ఆదోని పట్టణంలోని గ్రంథాలయంలో 40 రోజులపాటు సమ్మర్ ఓరియెంటేషన్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయాధికారిణి కె.సుజాత ఆదివారం తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు తరగతులు ఉంటాయన్నారు. సమ్మర్ ఓరియెంటేషన్ ప్రోగ్రాం తరగతుల్లో యోగా, విద్యార్థినీ, విద్యార్థులకు పుస్తక పఠనం, నీతి కథలు చెప్పడం, విద్యార్థులచే సారాంశం చెప్పించడం, స్పోకెన్ ఇంగ్లిష్, చిత్రలేఖనం, పెయింటింగ్, క్రాఫ్ట్ ఆటలు, మొదలగు తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. వారిలో స్టేజ్ ఫియర్ పోగొట్టడం, వారిలోని మేధాశక్తిని పెంపొందించడం, వారిని విజ్ఞానవంతులుగా తీర్చిదిద్ది చైతన్యవంతులుగా చేయడం ఈ కార్యక్రమం యొక్క ప్రాముఖ్యత అని చెప్పారు. తల్లిదండ్రులు వారి పిల్లలను ఈ వేసవి విజ్ఞాన శిబిరం తరగతులు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు.

# రైలు నుంచి కింద పడి వ్యక్తికి గాయాలు

**ఆదోనిలీగల్, ఏప్రిల్27, ప్రభాతవార్త;**



ఆదోని పట్టణంలోని రైలే ్వస్టేషన్‌లో ఆదివారం నారాయణపురం గ్రామానికి చెందిన జి.రాజ శేఖర్ అనే వ్యక్తి రైలు (రైలు నం.16382) దిగుతూ కింద పడడంతో కుడి చేయి విరిగి తీవ్రంగా గాయపడ్డాడని రైలే ్వ ఎస్ఐ గోపాల్ తెలిపారు. వెంటనే స్టేషన్ మాస్టర్ వెంకటేశులు, జీఆర్‌పీ పోలీసులు అంబు లెన్సులో గాయపడిన రాజశేఖర్‌ను ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించార న్నారు. అక్కడ పరీక్షించిన వైద్యుడు భరత్ మెరుగైన చికిత్స నిమిత్తం కర్నూలుకు రెఫర్ చేసినట్లు తెలిపారు.

# వాల్మీకిబోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలి




**నందికొట్కూరు,ఏప్రిల్ 27,ప్రభాతవార్త:**

వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని సుదీర్ఘ పోరాటం చేస్తున్నామని అయిన ప్రభుత్వాలు జాప్యం చేస్తున్నాయని ఇప్పటికైన స్పంధించి తగు చర్యలు తీసుకోవాలని వాల్మీకి బోయయ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ గుజ్జుల గౌరీశ్వర్‌నాయుడు డిమాండ్ చేశారు. ఆదివారం కర్నూలు జిల్లా పరిషత్ సమావేశ భవనంలో వాల్మీకి బోయ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులు , ప్రైవేట్ ఉద్యోగులు, వివిధ వాల్మీకి సంఘం నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు ప్రత్యేకంగా వాల్మీకి బోయ తెగకు ఎస్టీ రిజర్వేషన్ పునరుద్ధరణ అనే అంశంపై గత 60 ఏళ్ళుగా సాగుతున్న పోరాటాలకు త్యాగాలకు న్యాయం జరగాలనే దృష్టితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చేలా మద్దతుగా స్పంధించాల్సి న అవసరాన్ని ఆయన గుర్తు చేశారు. ఉద్యోగస్తులు సంఘాలకు మద్దతు తెలిపి సమిష్టిగా వాల్మీబోయ జాతికి న్యాయం జరిగేలా కషి చేద్దామని ఆయన కోరారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా డాక్టర్.భవానిప్రసాద్,తిరుపతిసాయి, వివిధ శాఖల రిటైర్డ్ ఉద్యోగులు, వాల్మీకకి బోయ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రొఫెషనల్ వింగ్ ప్రసిడెంట్ మండ్ల సురేష్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అనుచిత వ్యాఖ్యాలు చేసిన డిప్యూటి స్పీకర్ రఘురామ కృష్ణంరాజు క్షమాపణ చెప్పాలి




**ఆలూరు,ఏప్రిల్ 27,ప్రభాతవార్త:** ప్రజా ఉద్యమాల సారధి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావుపై అనుచిత వ్యాఖ్యాలు చేసిన డిప్యూటి స్పీకర్ రఘురామ కృష్ణంరాజు క్షమాపణ చెప్పాలని ఆలూరు ప్రాంతీయ కార్యదర్శి పి.హనుమంతు, సీనియర్ నాయకులు కె.పి.నారాయణస్వామి, కృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం స్తానిక జ్యోతిబసు భవనంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతు ప్రజా ఉద్యమ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. అబద్దాలు, అనుచిత వ్యాక్యాల ద్వారా సమస్యలు పరిష్కారం కావని చిత్తశుద్ధి ఉంటే సక్రమంగా సమాధానం చెప్పాన్నారు..నిరంతరం ప్రజల పక్షాన ప్రజ సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసే సిపియం నాయకులపై డిప్యూటి స్పీకర్ అధికారం ఉందని ఎలాపడితే అలా మాట్లాడడం తగదని వెంటనే క్షమాపణలు చెప్పాలన్నారు.. బతికి పోయావు అని బెదిరింపులకు దిగడం ప్రజా ప్రతినిధిగా ప్రజలకు ఏమి చెప్పాలనుకుంటున్నారో, ఏమి నేర్పాలంటుకున్నారో పరిశీలన చేసుకోవాలన్నారు. ఉండి నియోజకవర్గంలో అక్రమణలకు గురైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోగలరా చేతనైతే అలాంటి పనులకు శ్రీకారం చుట్టాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో షాకీర్, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

# కొలిమిగుండ్లలో బాలిక మిస్సింగ్ కేసు నమోదు

**కొలిమిగుండ్ల, ఏప్రిల్ 27, ప్రభాతవార్తః**

కొలిమిగుండ్ల మండల పరిధిలోని బెలుం సింగవరం గ్రామంలో ఏప్రిల్ 25వ తేది నుండి తన కూతురు కనిపించలేదని బాలిక తల్లి ఆదివారం కొలిమిగుండ్ల పోలీస్‌స్టేషన్ వద్దకు వచ్చి ఫిర్యాదుచేయగా కొలిమిగుండ్ల సిఐ ఎం రమేష్‌బాబు మిస్సింగ్ కేసు నమోదుచేసినట్లు సిఐ తెలిపారు.

# క్రీడాకారులకు విద్యాకమిటి చైర్మన్‌గా ప్రోత్సాహం అందించడమే ఆశయం

: ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి సహకారంతో హైస్కూలు గ్రౌండ్‌లో కబడ్డి, వాలీబాల్, ఖోఖో, పోలీసు సెలెక్షన్‌ల అభ్యర్థులకు అన్ని అవకాశాలు

: విద్యార్థులకు, క్రీడాకారులకు అన్ని విదాలుగా సహాయ సహకరాలు అందిస్తాం





**ఆత్మకూరు,ఏప్రిల్27,ప్రభాతవార్త:** చదువుతో పాటు విద్యార్థులకు క్రమశిక్షణ క్రీడలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల చైర్మన్ సిహెచ్.శివకుమార్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని పాఠశాల మైదానంలో వివిద క్రీడలకు ఏర్పాటు చేసిన వివరాలను వెల్లడించారు. వేసవి కాలంలో క్రీడాకారులకు అన్ని విదాలుగా ప్రోత్సా హం అందించేందుకు శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి సహకారంతో పాఠశాల మైదానంలో కబడ్డీ, వాలీబాల్, ఖోఖోతో పాటు నిరుదో ్యగ యువతి, యువకులకు పోలీసు సెలక్షన్స్ ల అభ్యర్థులకు కావాల్సి న కోవర్టు ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. విద్యాకమిటి చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన్నప్పటి నుంచి పాఠశాల మైదానంలో క్రీడాకారులకు అందించే ఉత్స హం నింపుతూ విద్యాకమిటి చైర్మన్‌గా ఉంటూ క్రీడాకారులకు అన్ని రంగాలలో అభివృద్ధి చెందే దిశగా ముందుకు వెళ్తూన్నామని వివరించారు. జాతీయ స్థాయి క్రీడాకారులకు పుట్టినిల్లుగా ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాల మైదానం ఎంతో ప్రాధాన్యత కలిగి ఉందని సూచించారు. వేసవి కాలంలో విద్యార్థులు, క్రీడాకారులు మైదానంలో క్రీడలకు ఉత్స హం నింపేందుకు అన్ని మౌళిక సదుపాయాలు కల్పించామని విద్యాకమిటి చైర్మన్ తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగరాజు, పీఈటి దేవానంద్ సహకారంతో పర్యవేక్షణలో వివిద క్రీడలకు సంబందించిన కోవర్టు ఏర్పాటు చేయడం హర్షించదగ విషయమని గుర్తు చేశారు. ఉపాధ్యాయ బృందానికి క్రీడాకారులకు విద్యార్థీనీ, విద్యార్థులకు ప్రత్యేక కృతజ్ఞతలు విద్యాకమిటి చైర్మన్ సిహెచ్ శివకుమార్ తెలియజేశారు.

# ప్రశాంతమైన గ్రామాలలో అశాంతిని సృష్టిస్తే చట్టప్రకారం చర్యలు - సిఐ

**పగిడ్యాల, ఏప్రిల్ 27,ప్రభాతవార్త**



ప్రశాంతమైన గ్రామాలలో అశాంతిని సృష్టిస్తే చట్టప్రకారం చర్యలు తప్పవనీ నందికొట్కూరు రూరల్ సిఐ టి.సుబ్రమణ్యం హెచ్చరించారు. నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్‌సింగ్ రాణా, ఆత్మకూరు డిఎస్పీ రామాంజినాయక్ ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం లక్ష్మాపురంలో ఆదివారం తెల్లవారుఝామున నందికొట్కూరు రూరల్ సిఐ టి.సుబ్రమణ్యం, ముచ్చుమర్రి ఇన్‌చార్జ్ ఎస్ఐ చంద్రశేఖర్, మిడుతూరు ఎస్ఐ ఓబులేషు పోలీసు బలగాలు నాకాబందిలో బాగంగా గ్రామంలో ఆయుధాలు, మారణాయుధాలు, బాంబులు గానీ ఉన్నాయేమో అనీ అనుమానంతో తనఖీలు నిర్వహించారు. రౌడీషీటర్ల ఇండ్లతోపాటు మరికొంతమంది ఇండ్లల్లో సోదాలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులను సమావేశపరిచిన సందర్భంగా నందికొట్కూరు రూరల్ సిఐ టి. సుబ్రమణ్యం మాట్లాడుతూ గ్రామంలో చిన్నవిషయాలకు తగాదాలకు పాల్పడవద్దనీ, చట్టప్రకారం చర్యల కోసం పోలీసులను ఆశ్రయించాలన్నారు. మహిళలపట్ల అసభ్యంగా ప్రవర్తించిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు, ముఖ్యంగా సైబర్ నేరాలపై అవగాహన కల్గివుండటం అందరిబాధ్యతనీ, సైబర్ నేరాలకు ఎవరైనా పాల్పడినట్లైతే వారిపై చర్యలు తీసుకునేందుకు 1930 కాల్‌చేయాలన్నారు. పేకాట, జూదం, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవనీ హెచ్చరించారు. రోడ్డ భద్రతా నిబంధనలు తప్పనిసరిగా ప్రతి ఒక్కరు పాటించలసిన అవసరం ఎంతైనా వుందన్నారు. ప్రతి గ్రామంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామనీ, ఎవరు ఏమి చేసినా క్షణాలలో తమకు సమాచారం అందుతుందని, తాము ఏమి చేసినా ఎవ్వరికి తెలియదనీ భావించి తప్పిదాలకు పాల్పడితే పప్పులో కాలువేసినట్లేననీ తప్పిదాలకు పాల్పడి నవారు ఎంతటివారైనా ఉపేక్షించే ప్రసక్తిలేదనీ నందికొట్కూరు రూరల్ సిఐ టి. సుబ్రమణ్యం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముచ్చుమర్రి ఎస్ఐ చంద్రశేఖర్, మిడుతూరు ఎస్ఐ ఓబులేసు, ఎఎస్ఐ సుబ్బారావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## అనారోగ్యంతో మాజీ సర్పంచ్ లేపాక్షప్ప మృతి

**పెద్దకడుబూరు,ఏప్రిల్ 27,ప్రభాతవార్త**



మండల పరిధిలోని ముచ్చుగిరి గ్రామానికి చెందిన నౌలకల్ మాజీ సర్పంచ్ లేపాక్షప్ప(70)అనారోగ్యంతో ఆదివారం మృతిచెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు లేపాక్షప్ప మాజీ మంత్రి బివి మోహన్‌రెడ్డి ముఖ్యఅనుచరుడుగా మండలంలో గుర్తింపు పొందారు. తర్వాత మారిన రాజకీయ సమీకరణాల వల్ల ప్రస్తుత ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి అనుచరుడుగా కొనసాగుతున్నారు. లేపాక్షప్ప గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా ఆదివారం కోలుకోలేక మృతిచెందాడు. నౌలేకల్ సర్పంచ్‌గా గతంలో నౌలేకల్,ముచ్చుగిరి గ్రామాలకు సేవలందించారు. మాజీ సర్పంచ్ లేపాక్షప్ప మృతికి మండల వైసిపి నాయకులు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## డ్రైవర్ కుటుంబానికి అప్పన హస్తం



**కోడుమూరు,ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** కోడుమూరు పట్టణంలో డ్రైవర్ వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న బోయ శ్రీనివాసులు ఆనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. ఆయన మృతి వార్త తెలుసుకున్న కార్మిక సంఘాల ప్రతినిధులు మృతిని కుటుంబానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అంతే గాక ఆ కుటుంబానికి తామున్నామని భరోసా ఇస్తూ తోటి డ్రైవర్లు,క్లీనర్స్ అప్పన్న హస్తం అందించేందుకు ముందుకొచ్చారు. ఆర్థిక ఇబ్బందులున్న ఆ కుటుంబానికి తక్షణమే 21 వేల రూపాయలను అందించి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఆ తరువాత కార్మికులు భౌతికాయంపై ఎర్ర వస్త్రం కప్పి పూలమాలలతో ఉంచి నివాళి అర్పించారు. ఇక్కడికొచ్చిన వారిలో కార్మిక సంఘాల ప్రతినిధులు ఎం.చిన్నరాముడు,దూళ్ల భాస్కర్,గడ్డం నాగరాజు,వాసు, అశోక్,టిప్పర్ శ్రీనివాసులు,సీమ నాగరాజులు ఉన్నారు.

## టిడిపి కార్యకర్త కుటుంబాన్ని ఆదుకుంటాం

**-డి.కొట్టాల గ్రామ టిడిపి నాయకులు, కృష్ణారెడ్డి, నాగనరసింహారెడ్డి**

**రుద్రవరం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త**



మండలంలోని డి.కొట్టాల గ్రామంలో వరిగడ్డి ట్రాక్టరుపై నుంచి ప్రమాదవ శాతూ క్రిందపడి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త పగడాలనాగేశ్వరరావు (52) మృతిచెందారు. ఈ సందర్భంగా గ్రామ టిడిపి నాయకులు కృష్ణారెడ్డి, నాగనరసింహారెడ్డిలు మాట్లాడుతూ పగడాలనాగేశ్వరావు కుటుంబాన్ని ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకుంటుందని తెలిపారు. ఆళ్లగడ్డ ఎంఎల్ఏ భూమాఅఖిలప్రియ ఆదేశాలమేరకు మృతుడి కుటుంబానికి రూ. 10వేలు ఆర్థికసాయం ఆదివారం అందించారు. కుటుంబానికి ఎంఎల్ఏ, ప్రభుత్వం అండగా ఉంటుందని వారు అన్నారు. మృతుడి భార్య, కుటుంబసభ్యులను వారు పరామర్శించారు.

## మత్స్యకారులను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం

**- జాతీయ మత్స్యకారుల సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు**



**కర్నూలు విద్య, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం నిన్న మత్స్యకారులకు ఇచ్చిన మత్స్యకార భరోసా రాయలసీమ జిల్లాలకు ఇవ్వకపోవడం దుర్మార్గమని కూటమి ప్రభుత్వం ఇది మత్స్యకారులకు చేస్తున్న మోసమని కర్నూలు పట్టణంలో మత్స్యకార సంఘం ఏర్పాటు చేసిన సమావేశంలో జాతీయ మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈసందర భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 వరకు 61 రోజుల పాటు రాష్ట్రంలో చేపల వేట జరగకుండా వెయిటర్ నిషేధం విధిస్తారని చేపల వేట నిషేధించినప్పుడు అందరికి మత్స్యకార భృతి వర్తింపుచేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద ఉందని తెలిపారు. ఇంగ్లాండ్ చెరువులపై అధారపడి జీవిస్తున్న మత్స్యకారులకు వేట నిషేధంలో భృతి చెల్లించకపోవడం కూటమి ప్రభుత్వం రాయలసీమ మత్స్యకారులను మోసం చేసినట్టేనని, రాయలసీమలోని మత్స్యకార సొసైటిలు కూడ చేపల పెంపకానికి చెరువులకు పన్ను చెల్లిస్తున్నప్పుడు వాళ్లు మత్స్యకార భరోసాకు ఎందుకు అర్హులు కారని ఆయన ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రాజకీయంగాయ మత్స్యకారులకు పెద్దపీట వేస్తు ఒక రాజ్యసభ సీటు, ఒక మంత్రి, 4 ఎమ్మెల్సీలు, వైసీపీ పార్టీ జిల్లా అధ్యక్ష పదువులు, ఒక బ్యాంకు ఛైర్మన్, కార్పొరేషన్ పదవులు రాష్ట్రంలో ఏవరు గుర్తింపు ఇవ్వని విధంగా వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి గుర్తింపు ఇచ్చారని కానీ నేడు రాష్ట్రంలోని మత్స్యకారుల ఓటు బ్యాంకులతో అధికారలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వారిని రాజకీయంగా అణచివేస్తుందన్నారు. రాష్ట్రంలో సాంప్రదాయం మత్స్యకారులు ఇప్పటికైనా గుర్తెరిగి చంద్రబాబు కుటీల రాజకీయాలను తిప్పికొట్టాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో బెస్త సత్యనారాయణ, ఎద్దుల వెంకటేశ్వర్లు, బెస్త కమల, తెలుగు కన్నా, తెలుగు నందకిశోర్, తెలుగు నాగరాజు, తెలుగు మోహన్, కుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

## అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా ప్రిని స్పల్ అండ్ సెషన్స్ జడ్జి కబర్థి**

**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** క్రీడాకారులు కొత్తగా నిర్మించిన రాయల స్పోర్ట్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రిన్సిపల్ అండ్ సెషన్స్ జడ్జి కబర్థి పేర్కొన్నారు. ఆదివారం మిలిటరీ కాలనీ సమీపంలో రాయల స్పోర్ట్స్‌ను జిల్లా ప్రిన్సిపల్ అండ్ సెషన్స్ జడ్జి కబర్థి తెలంగాణ రాష్ట్రంలో మెడ్చల్ జిల్లా ప్రిన్సిపల్ అండ్ సెషన్స్ జడ్జి శ్రీదేవి, జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా ప్రిన్సిపల్ అండ్ సెషన్స్ జడ్జి మాట్లాడుతూ రాయలసీమ స్పోర్ట్స్‌ను కరూ ్నలులో ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. రాయల స్పోర్ట్స్‌ను రాయలగా నడిపించాలని జిల్లాలో క్రీడాకారులు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రీడాకారులు నైపుణ్యాన్ని పెంచుకోవడానికి ఇది ఒక మంచి అవకాశం అన్నారు. జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా మాట్లాడుతూ జిల్లాలో ఈరోజు రాయలస్పోర్ట్స్ క్రికెట్ గ్రౌండ్‌ను ఏర్పాటు చేసుకోవడం చాల సంతోషంగా ఉందన్నారు. క్రీడాకారులు ఈస్టేడియాన్ని సద్వినియోగం చేసుకొని నైపుణ్యం సాధించి క్రికెట్‌లో రాణించాలన్నారు. ముఖ్యంగా రోడ్డుపక్కనే వున్న ఈ స్థలం దాదాపుగా 5 ఎకరాల 50 సెంట్ల భూమిని ఎంసి బీచ్చపల్లి మరియు వారి సోదరులు వారి కుటుంబ సభ్యులు తెలంగాణ రాష్ట్రంలోని మెడ్చల్ జిల్లా ప్రిన్సిపల్ అండ్ సెషన్స్ జడ్జి శ్రీదేవి ఈస్థలాన్ని రాయలస్పోర్ట్స్ కాంప్లెక్స్‌కు ఏర్పాటు చేయడం చాల సంతోషంగా ఉందన్నారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో ఈ రాయలస్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడం వలన క్రికెట్ క్రీడాకారులకు మంచి అవకాశం అని క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్రికెట్ గేమ్స్ నందు మంచి నైపుణ్యం సాధించుకోవాలని ఎస్పీ క్రీడాకారులకు సూచించారు.

## 29న లక్ష్మితాండాలో మారెమ్మ అవ్వ దేవర ఉత్సవాలు

**- శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్‌కు ప్రత్యేక పూజలు**



**తుగ్గలి,ఏప్రిల్ 27,ప్రభాతవార్త:** ఈ నెల 29న మండల పరిధిలోని లక్ష్మితాండా లో మారెమ్మ అవ్వ దేవర ఉత్సవాలు, శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ స్వాము లకు ప్రత్యేక పూజలు జరగుతున్నట్లుగా నిర్వాహకులు తెలిపారు. లక్ష్మితాండాకు చెందిన గిరిజనులు గత నెల రోజు క్రితం రూ.40లక్షలతో శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ స్వామి, మారెమ్మ అవ్వ ఆలయాలను నిర్మించి విగ్రమా ప్రతిష్ట చేశారు. సాంప్రదాయ ప్రకారం 41 రోజులు తరువాత దేవర ఉత్సవాలలో భాగంగా లక్ష్మితాండా దేవర ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు సర్వం సిద్దంచేశారు. అలాగే తాండాలో ప్రతి కుటుంబం స్వయంగా (వ్యక్తిగతంగా)నిర్వహిస్తుండడంతో తాండాకు చెందిన వారు వివిధ ప్రాంతాలలో స్థిరపడినవారు,వ్యాపార రిత్యా వెళ్లినవారు అంతా ఉత్సవాల కొరకు ఇప్పటికే తాండాకు చేరుకున్నారు. దీంతో తాండా అంత సందడి నెలకొంది. ఈ ఉత్సవాలకు అన్ని పార్టీల నాయకులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ఆయా పార్టీల నాయకులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. దేవర సంధర్భంగా ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా జొన్నగిరి ఎస్సై ఎన్‌సి.మల్లికార్జున తాండాలో పర్యటించి పలుసలహాలు సూచనలు చేయడం జరిగింది.



## తిరుమల పునిత్ హాస్పిటల్ నందు అత్యాధునిక ల్యాబ్‌ను ప్రారంభించిన మంత్రి ఫరూక్



**నంద్యాల, ఏప్రిల్ 27, ప్రభాతవార్త ప్రతినిధి**

నంద్యాల పట్టణంలోని సంజీవనగర్ గేట్ నందు గల ప్రముఖ వైద్యులు డా.అనిల్‌కుమార్, డా.వి.హరిత ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న తిరుమల పునీత్ హాస్పిటల్ నందు నూతనంగా ఏర్పాటుచేసిన అత్యాధునిక ల్యాబ్ ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథిగా రాష్ట్రమంత్రి ఎన్‌ఎండి.ఫరూక్, పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫరూక్ మాట్లాడుతూ నంద్యాలలో మొట్టమొదటి చెవి ముకు క్క గొంతు హాస్పిటల్ ప్రారంభించింది అనికుమాల్ తాతయ్య తిరుమలాచారి అన్నారు. వారి మార్గంలో వారి కుమారులు సత్యనారాయణ, మనవడు అనిల్‌కుమార్ నంద్యాల ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. డా.అనిల్‌కుమార్ తన కుమారుడి లాంటి వారేనని అంటూ దంపతులు వైద్యరంగంలో ఇంకా రాణించాలని శుభాకాంక్షలు తెలియజేశారు. డా.అనిల్‌కుమార్ మాట్లాడుతూ నంద్యాలలో పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని నంద్యాల ప్రజలకు వీడియో మైక్రోస్కోపీ ద్వారా త్వరితగతిన వ్యాధి నిర్ధారణ చేసి ఇన్‌స్పెక్షన్ సోకకుండ చికిత్స చేయడానికి ఈ అత్యాధునిక ల్యాబ్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. నంద్యాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌ఎండి.ఫిరోజ్, ఐఎంఐ నంద్యాల జిల్లా అధ్యక్షులు మధుసూదన్‌రావు, వైస్ ప్రెసిడెంట్ ఐఎంఎ స్టేట్ విజయభాస్కర్‌రెడ్డి, స్టేట్ వర్కింగ్ కమిటీ మెబర్ డా.మధుసూదన్‌రెడ్డి, డా.సహదేవుడు, డా.బాబన్, న్యూరోఫిజీషియర్ డా.సునీత, రోటరీ ప్రెసిడెంట్ ఎస్‌సి.మోహన్‌రెడ్డి, రోటరీ పిడిజి కల్లూరురామలింగారెడ్డి, రోటరీ పిడిజి చెన్నపురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నైట్‌వాచ్‌మెన్ ఎడిఏ కారు డ్రైవర్ అవతారం ఎత్తొచ్చా?



**నంద్యాల, ఏప్రిల్ 27, ప్రభాతవార్త ప్రతినిధి**

నంద్యాల మార్కెట్‌యార్డులో జరిగిన కార్యక్రమం కొన్ని సంచల సంఘటనలకు కేంద్ర బిందువుగ మారింది. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ అధికారులు ఘనంగా నిర్వహిస్తుంటే సాక్షాత్తూ రాష్ట్ర మంత్రి ఎన్‌ఎండి.ఫరూక్ వచ్చినా వ్యవసాయఅధికారులు తూతూ మంత్రంగ నిర్వహించడం విమర్శలకు తావిస్తున్నది. ఒక రోజు ముందుగా రైతులకు, మీడియాకు సమాచారం ఇవ్వకుండ కేవలం వారికి అనుకూలమైన వారికి మాత్రమే సమాచారం ఇవ్వడంతో రైతులు లేక వెలవెలబోయింది. ప్రభుత్వ ఉద్దేశమును అమలుచేయడానికి కృషి చేయకుండ కొన్ని ఏళ్లుగా పాతుకుపోయిన అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించి కార్యక్రమానికి ప్రాధాన్యత లేకుండ చేశారు. వ్యవసాయ కార్యాలయంలో నైట్ వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న వారు వ్యవసాయశాఖ అధికారి రాజశేఖర్ కారుకు డ్రైవర్‌గా దర్శనమివ్వడటంతో ఇలాగా కూడ అధికారులు వాడుకోవచ్చునని గుసగుసలు వినిపిస్తున్నాయి. గత కొన్నేళ్లుగా ఆ అధికారి నంద్యాలలోనే పనిచేస్తున్నారంటే ఆ అధికారికి అండదండలు ఎవరో అర్థం కాని పరిస్థితి. నంద్యాలలో అధికారులు చెప్పిందే వేదం సుమా.

## మండలాధ్యక్షులను పిలిచి అవమానించారా?

**- మిమ్మల్ని ఎవరు పిలిచారని మంత్రి అనుచరుడు అన్నారా?**
**- సమావేశానంతరం మండలాధ్య క్షులు శెట్టిప్రభాకర్ బాధతో వెళ్లిపోయారా?**

**నంద్యాల, ఏప్రిల్ 27, ప్రభాతవార్త ప్రతినిధి**

నంద్యాల మార్కెట్‌యార్డులోజరిగిన కార్యక్రమంలో నంద్యాల మండలాధ్యక్షులు శెట్టిప్రభాకర్‌కు అవమానం జరిగినట్లు తెలుస్తుంది. నంద్యాల మార్కెట్‌యార్డులో ఆదివారం రాష్ట్రమంత్రి ఎన్‌ఎండి. ఫరూక్, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ తులసిరెడ్డి, వ్యవసాయ అధికారులు వ్యవసాయ యంత్రపరికరాల పంపిణీతో పాటు జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ప్రొటోక్రాల్ ప్రకారం మండలాధ్యక్షులను పిలిచారు. వ్యవసాయ అధికారులు పెద్దకార్యక్రమం నిర్వహిస్తున్నా మీడియాలో కొందరికి సమాచారం అందించారు. వచ్చిన రైతులకు మంచినీటి సౌకర్యం సరిగా కల్పించక పోవడంతో ఇబ్బందులు పడ్డారు. ఆరు క్యాన్లు, 200 బాటిల్స్ మాత్రమే పెట్టడంతో రైతులు నీటికి ఇబ్బందులు పడ్డారు. మరో వైపు సమావేశంలో అందరు మాట్లాడారు. అనంతరం రైతులకు పనిముట్లు పంపిణీ కార్యక్రమంనకు ముందు మంత్రి అనుచరులు ఒకరు శెట్టిప్రభాకర్ వద్దకు వెళ్లి నిన్ను ఎవరు పిలిచారు అని ప్రశ్నించినట్లు సమాచారం. ఒక్కసారిగా ఆ మాట అడుగడంతో పరికరాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనకుండ అక్కడినుంచి వెళ్లిపోయినట్లు తెలుస్తుంది. అసలు మంత్రి అనుచరుడికి అడిగే హక్కు ఎవరు ఇచ్చారు అని అక్కడ ఉన్న వారు అనుకోవడం గమనార్హం. 40ఏళ్లుగా పార్టీని నమ్ముకున్న ఎందరో ఉండగా కార్యాలయం వద్ద, నిన్న కాక మొన్న వచ్చిన వారి పెత్తనం ఏందో అర్థం కావటం లేదని కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాస్తవం అయినా, అవాస్తవం అయినా అనుచరుల పెత్తనం లేకుండ చూసుకోవాల్సిన బాధ్యత నేతలపై ఎంతైనా ఉంది.

## టోల్‌ప్లాజా ఎంప్లాయిస్ నూతనబాడి ఎంపిక

**క్రిష్ణగిరి,ఏప్రిల్27,ప్రభాతవార్త**

అమకతాడు టోల్‌ప్లాజా ఎంప్లాయిస్,మరియు వర్కస్ యూనియన్లు ఆదివారం నూతనబాడిని ఎన్నుకున్నారు.సి.ఐ.టి.యు సహాయ కార్యదర్శి శివరాం అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతన బాడిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా రాజు,ప్రధాన కార్యదర్శిగా గోపాలకృష్ణ,కోశాదికారిగా శ్రీనివాసులు,ఉపాధ్యాక్షులుగా రాముడు,మహేశు,నాయుడు,,సహాయ కార్యదర్శులుగా మధు,నాగేంద్రుడు,భాగ్యరాజు,వెంకటేశు,శ్రవణ్,రమణారెడి లను ఎన్నుకున్నారు.ఎన్నికైన వారు టోల్‌ప్లాజాలో పనిచేసే కార్మికుల కోసం పోరాడుతా మన్నారు.ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ వారు,వర్కస్ యూనియన్ వారు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో సమ్మర్ ఓరియెంటేషన్ ప్రోగ్రాం

**- విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి**
**- గ్రంథాలయాధికారి వి.వెంకటేశ్వరరెడ్డి**

**గడివేముల, ఏప్రిల్27, ప్రభాతవార్త;** గడివేములలోని గ్రంథాలయంలో 40 రోజులపాటు సమ్మర్ ఓరియెంటేషన్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయాధికారి వి.వెంకటేశ్వరరెడ్డి ఆదివారం తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు తరగతులు ఉంటాయన్నారు. సమ్మర్ ఓరియెంటేషన్ ప్రోగ్రాం తరగతుల్లో యోగా, విద్యార్థినీ, విద్యార్థులకు పుస్తక పఠనం, నీతి కథలు చెప్పడం, విద్యార్థులచే సారాంశం చెప్పించడం, స్పోకెన్ ఇంగ్లిష్, చిత్రలేఖనం, పెయింటింగ్, క్రాఫ్ట్ ఆటలు, మొదలగు తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. వారిలో స్టేజ్ ఫియర్ పోగొట్టడం, వారిలోని మేధాశక్తిని పెంపొందించడం, వారిని విజ్ఞానవంతులుగా తీర్చిదిద్ది చైతన్యవంతులుగా చేయడం ఈ కార్యక్రమం యొక్క ప్రాముఖ్యత అని చెప్పారు. తల్లిదండ్రులు వారి పిల్లలను ఈ వేసవి విజ్ఞాన శిబిరం తరగతులు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు.


## వైఎస్సార్సీపి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తా



**తుగ్గలి,ఏప్రిల్ 27,ప్రభాతవార్త:**

వైకాపా పార్టీ అధ్యక్షుడు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి తనపై నమ్మకం ఉంచి వైకాపా గ్రీవెన్స్ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా నియమించారని ఆయన నమ్మకాన్ని వమ్ముకానివ్వకుండా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని వైకాపా గ్రీవెన్స్ విభాగం రాష్ట్ర కార్యదర్శి జి.రామచంద్రారెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన స్వగ్రామైన ఎర్రగుడిలో వైసిపి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్రస్థాయి పదవి ఇవ్వడంతో తన భాధ్యత మరింత పెరిగిందని, కార్యకర్తలకు అండగా ఉంటూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డిని చేసేందుకు మనందరం ఐక్యంగా కషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన కార్యకర్తలకు తెలిపారు. అనంతరం ఆయనను జడ్పీటిసి పులికొండ నాయక్, వైసిపి జిల్లా ఉపాధ్యాక్షులు జిట్టా నగేష్‌యాదవ్, మండల ఉపాధ్యాక్షులు వెంకటేష్‌నాయక్, లక్ష్మితాండా నాయకులు రాజునాయక్ శాలువలు కిప్ప పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

## నేడు కొత్తపల్లెలో మాన్యం భూముల కౌలుకు వేలం పాట



**కొత్తపల్లె, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** కొత్తపల్లెలోని తాండవ మల్లేశ్వరస్వామి, ఆంజనేయస్వామి ఆలయాల మాన్యం భూములు కౌలుకు వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఏవో కార్తీక్ తెలిపారు. ఆంజనేయస్వామి, తాండవ మల్లేశ్వరస్వామి ఆలయాలకు సంబంధించిన 58 ఎకరాల మాన్యం భూమి కౌలుకు వేలం పాట నిర్వహిస్తున్నామన్నారు. ఉదయం 10 గంటలకు వేలం పాట ప్రారంభం అవుతుందని వేలంలో పాల్గొనదలిచిన వారు వేలం ప్రారంభానికి ముందుగా పాటదారుడు రూ.2 వేలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనవచ్చన్నారు. అసక్తి ఉన్న వారు వేలంలో పాల్గొనవచ్చన్నారు. అసక్తిగల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి ఫరూక్

**నంద్యాల, ఏప్రిల్ 27, ప్రభాతవార్త ప్రతినిధి**



రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబు, ఉపముఖ్య మంత్రి పవన్‌కళ్యాణ్, రాష్ట్రన్యాయశాఖ మంత్రి ఎన్‌ఎండి.ఫరూక్, గనులు, ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లురవీంద్ర చిత్రపటాలకు నంద్యాలలో ఆదివారం పాలాభిషేకం చేశారు. నంద్యాల జిల్లా ఆటోనగర్ ప్రాంతంలో ఉన్న బెవరేజ్ లిక్కర్ గోడౌన్‌లో ఉపాధికల్పించినందుకు కృతజ్ఞతగా చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, కొల్లురవీంద్ర చిత్రపటాలకు టిడిపి నాయకులు కాదర్‌బాష ఆధ్వర్యంలో నంద్యాల మార్కెట్‌యార్డు నందు పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా కాదర్‌బాష మాట్లాడుతూ 2024 ఎన్నికల సమయంలో మంత్రి ఫరూక్‌ను హమాలీలందరం కలిసి తమకు ఉపాధికల్పించాలని విన్నవించామన్నారు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కూటమిప్రభుత్వం ఏర్పడిన వెంటనే మంత్రి ఫరూక్ మా అందరికి న్యాయం చేసి 36మంది హమాలీలకు ఉపాధి కల్పించి 60 కుటుంబాలకు జీవనోపాధి కల్పించిన దేవుడని కొనియాడారు. మంత్రి ఫరూక్ చొరవతో అమరావతిలో ఎక్సైజ్ శాఖమంత్రి కొల్లురవీంద్రను కలిసి లిక్కర్ బేవరేజ్ గోడౌన్ మాకు ఉపాధి కల్పించిన మంత్రులకు సహకరించిన వారందరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కాదర్‌బాష, లిక్కర్‌బేవరేజి ఉపాధి కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షం.. అపార నష్టం..!

- వర్షం ధాటికి తడిచిన వరి దిగుబడులు - ఆందోళనలో అన్నదాతలు
- ప్రభుత్వం ఆదుకోవాలని వినతి





**కౌతాళం, ఏప్రిల్27, ప్రభాతవార్త;** కౌతాళం మండలంలో ఆదివారం కురిసిన భారీ వర్షానికి వరి దిగుబడులన్నీ తడిచిపోయాయి. దీంతో వరి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అకాల వర్షం అపార నష్టం తెచ్చిపెట్టిందని రైతులు వాపోతున్నారు. చేతికొచ్చిన పంట దిగుబడులు కళ్లముందే నీటిపాలయ్యాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు వరి దిగుబడులను పొలాల్లో ఆరబోశారు. అకస్మాత్తుగా భారీ ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం రావడంతో రైతులు పంట దిగుబడులను టార్పాలిన్లతో కప్పే లోపే వర్షం ధాటికి దిగుబడులన్నీ నీటిపాలయ్యాయి. దీంతో రైతులు చేతికొచ్చిన పంట కళ్లముందే నీటిపాలు కావడంతో కంటతడి పెట్టుకున్నారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు, ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు.



# కాత్రికిలో పిడుగుపాటుకు.. ఇద్దరు యువకులు బలి

- మరో ఇద్దరికి గాయాలు...
- మిన్నంటిన బంధువుల రోదనలు
- ఆసుపత్రిలో అందుబాటులోని లేని వైద్యులు.. ఇబ్బందులు పడిన బాధితులు



**కౌతాళం, ఏప్రిల్27, ప్రభాతవార్త;** మండలంలోని కాత్రికి గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం భారీ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడింది. పిడుగుపడి ఇద్దరు యువకులు మృతిచెందిన ఘటన గ్రామంలో చోటు చేసుకుంది. మరో ఇద్దరికి గాయాలయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన తలారి బాలయ్య(22), అశోక్(20)లపై పిడుగుపడడంతో మృతిచెందారు. గ్రామంలో గురుపద, గంగ అనే మరో ఇద్దరు పిడుగుపాటుకు గురై గాయాలపాలయ్యారు. గాయాలపాలైన వారిని ఆసుపత్రికి తరలించారు. అకస్మాత్తుగా పిడుగుపడి ఇద్దరు యువకులు మృతిచెందడంతో గ్రామంలో విషాధఛాయలు అలుము కున్నాయి. బంధువుల రోదనలు మిన్నంటాయి. గ్రామంలో ఓ చెట్టుపై పిడుగు పడడంతో మంటలు చెలరేగాయి.

**- ఆసుపత్రిలో అందుబాటులోని లేని వైద్యులు.. ఇబ్బందులు పడిన బాధితులు**

పిడుగుపాటుకు గురై గాయాలపాలైన యువకులను కౌతాళం లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ఎవరూ అందుబాటులో లేకపోవడంతో బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమయానికి అంబు లెన్సు కూడా రాలేదని వాపోయారు. కౌతాళంలో ప్రభుత్వ ఆసుపత్రి ఉన్నా వైద్యులు ఉండకపోవడం ఏమిటని వారు ఆవేదన వ్యక్తం చేశారు.



## మట్టిలో మాణిక్యం గిరిజనకు చెందిన అమ్మాయి



**కర్నూలు విద్య, ఏప్రిల్ 27, ప్రభాతవార్తః** లేబర్ ఏరియా వీకర్ సెక్షన్ కాలనీకి చెందిన ఎన్ క్రిష్ణానాయక్‌కు ముగ్గురు కుమార్తెలు (రెండవ కుమార్తె ప్రణవి). కృష్ణానాయక్ అనే వ్యక్తి కూలీ నాలి పనిచేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటూ కుతూరైన, కొడుకుకైనా వారే అని ఉన్నత అలోచనలతో ఆశించి రెండవ కుమార్తె ప్రణవి చదువుని గుర్తించి మాంటిస్సోరి స్కూల్ నందు చదువును ఇప్పించి ఎస్ఎస్‌సి-2025 ఫలితాల్లో 592 మార్కులతో స్కూల్ టాపర్‌గా నిలిచింది. స్కూల్ యొక్క యాజమాన్యాన్ని, కుటుంబానికి గౌరవాన్ని తెచ్చిపెట్టినట్లు విద్యార్థిని ప్రణవికి కృతజ్ఞతలు తెలిపారు.

## షికారి పేటలో సారా స్థారాలపై పోలీసుల దాడులు



**నందికొట్కూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** పట్టణంలోని నీలిషికారి పేటలోని నాటు సారా స్థావరాలపై పట్టణ సి.ఐ.ప్రవణ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో దాడులు చేసి భారీగా బెల్లం ఊటను ధ్వంసం చేశారు. ఆదివారం జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కార్టన్ సర్చ్ నిర్వహించారు. ఈ సంధర్భంగా సి.ఐ.మాట్లాడుతు సారా తయారు చేసిన అమ్మిన కఠిన చర్యలు తప్పవని, సారా తయారి చేయడం మానాలని చట్ట వ్యతిరేక పనులు కాకుండా జీవనానికి ఉపాధి పనులు చూచుకోవాలని మంచి జీవనాన్ని చూచుకోవాలని సి.ఐ.తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

## కుటుంబసాధికార కమిటీ బలోపేతానికి కృషి

- మాజీ ఎంఎల్ఏ భూమాబ్రహ్మానందరెడ్డితో సమావేశమైన పార్టీ పరిశీలకులు



**నంద్యాల, ఏప్రిల్ 27, ప్రభాతవార్త ప్రతినిధి** రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో కుటుంబ సాధికారకమిటీలు బలోపేతం చేయడానికి నాయకులతో కలుస్తున్నట్లు పార్టీ పరిశీలకులు పోతురాజురవికుమార్ పేర్కొన్నారు. రాష్ట్రముఖ్య మం త్రి నారాచంద్రబాబునాయుడు ఆదేశాలమేరకు మాజీ ఎంఎల్ఏ భూమాబ్రహ్మానందరెడ్డిని పార్టీ పరిశీలకులు పోతురాజురవికుమార్ ఆదివారం నంద్యాలలోని ఆయన స్వగృహంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా టిడిపి కార్యకర్తలు పటిష్టంగా ఉండాలని ముఖ్యమంత్రి కోరిక అన్నారు. కుటుంబ సాధికారకమిటీలు బలోపేతం చేయడానికి రాష్ట్రవ్యాప్తంగా అందరు నాయకులను కలుస్తున్నామన్నారు.ఈ నేపథ్యంలో మాజీ ఎంఎల్ఏ భూమాబ్రహ్మానందరెడ్డిని కలిశామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సంస్థాగత ఎన్నికల సభ్యత్వం పూర్తయిందన్నారు. కుటుంబ సాధికారకమిటీలు 45శాతం పూర్తయ్యాయన్నారు. రాబోవు కాలంలో క్లస్టర్, భూత్‌కమిటీలు, వార్డు కమిటీలు, టౌన్ కమిటీలు, జిల్లా కమిటీలు, రాష్ట్రకమిటీలు పూర్తిచేసుకుని మహానా డుకు వెళతామన్నారు. పార్టీ సిస్టం మేరకు 175 నియోజకవర్గాల్లో పార్టీ ఆదేశాలు పాటిస్తున్నారన్నారు.పార్టీలో ఉన్న నాయకులను అందరినీ కలుపుకొని పటిష్టంగా ముందుకు వెళతామని అన్నారు. నంద్యాలజిల్లాలో నాయకులందరి సమన్వ యంతో మంచి కమిటీ ఏర్పాటుచేసి ముఖ్యమంత్రి నారాచంద్ర బాబునాయుడు దృష్టిలో మంచిపేరు తెచ్చుకుంటామని పార్టీపరిశీల కులు తెలిపారు. అనంతరం భూమాతో పలువిషయాలు చరి ంచారు.

## శ్రీగిరిలో వైభవంగా పల్లకీ ఉత్సవం

**శ్రీశైలంప్రాజెక్టు, ఏప్రిల్27, ప్రభాతవార్త** లోక కల్యాణం కొసం దేవస్థానం ఆదివారంనాడు రాత్రి శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించడం జరిగింది.ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం,పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా(సర్కారి సేవగా)జరిపించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది.అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

# జొన్నలు కొనుగోలుకేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**నంద్యాల, ఏప్రిల్ 27, ప్రభాతవార్త ప్రతినిధి** ప్రభుత వ్యం ఏర్పాటుచేసిన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్ వ్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి.ఫరూక్ కోరారు. ఆదివారం నంద్యాలలో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2024 రబీకాలంలో రైతులు పండించిన జొన్నలను రైతులు విక్రయించాలన్నారు. జొన్నలు పండించిన ప్రతి రైతు దగ్గరి నుంచి పౌరసరఫరాల శాఖ రూ.3,373 క్వింటాలుకు ఇస్తూ అవసరమైన గోనెసంచులు, రవాణాఖర్చులు రైతులకు అందజేసి కొనుగోలు చేస్తుందన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా వ్యక్తిగత యంత్రపరి కరాలు తీసుకున్న రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మిగిలిన రైతులకు త్వరలో ఈ పథకం అందేలా చూస్తామని భరోసా ఇచ్చారు. మార్క్‌ఫెడ్ డైరెక్టర్ తులసిరెడ్డి మాట్లాడుతూ జిల్లాకు 30వేల మెట్రిక్ టన్నుల జొన్నల కొనుగోలు ప్రభుత్వం ద్వారా అనుమతి వచ్చిందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఒక వేళ 30వేల మెట్రిక్ టన్నుల కొనుగోలు టార్గెట్ పూర్తయినా అదనంగా కొనుగోలుకు అనుమతి తీసుకొస్తామని రైతులు ఇబ ్బందిపడకుండ వారి జొన్నలు అమ్ము కోవాలని తెలియజేశారు. జిల్లా వ్యవసాయ అధికారి మురళీక్రిష్ణ మాట్లాడుతూ నంద్యాల మండలానికి 5వేలమెట్రిక్ టన్నులు, గోస్పాడు మండలానికి 4వేల మెట్రిక్ టన్నుల జొన్నల కొనుగోలుకు అనుమతి వచ్చిందన్నారు. నంద్యాల మండలంలో 45మంది రైతులకు, గోస్పాడులో 35మంది రైతులకు వివిధ వ్యక్తిగత యంత్రపరికరాలైన తైవాన్ స్ప్రేయర్లు, రోటవేటర్‌లు, విత్తనగొర్రులు, గుంటకలు అందిం చామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవ సాయాధికారి మురళీక్రిష్ణ, సహాయ వ్యవసాయ సంచాలకులు డి.రాజశేఖర్, మార్క్‌ఫెడ్ డిఎం హర నాథరెడ్డి, డిఎం సివిల్ సప్లయి రాజునాయక్, మండల వ్యవసాయాధికారి ఇ.ప్రసాదరావు, గోస్పాడు మండల వ్యవసాయాధికారిణి జె.స్వప్నిక, వ్యమవసాయశాఖ సిబ ్బంది, నంద్యాల ఎంపిపి శెట్టిప్రభాకర్, డిసి చైర్మన్ ఇలియాస్, చాబోలు టి.విశ్వనాథ్, మునగాల తులసీశ్వరరెడ్డి, గోస్పాడు కళ్యాణ్‌కుమార్, ఊడుమా ల్పురం జోజిరెడ్డి, జయచంద్రారెడ్డి, పోలూరుచంద్రా రెడ్డి, రాయమాల్పురం భూపాల్‌రెడ్డి, చాపిరేవుల హనీఫ్, లాయర్‌బాబు, కానాల, లబ్దిదారులు, నియోజకవర్గ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామిని నెరవేరుస్తాం

- రాష్ట్ర మంత్రి టీజీ భరత్



**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 27, ప్రభాతవార్తః** ఎన్నికల్లో మాట ఇచ్చిన విధంగా ప్రతిఒక్క హామీని తప్పకుండా నెరవేరుస్తామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్‌శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. ఎన్నికల హామి మేరకు మత్స్యకారుల సేవలో పథకాన్ని ప్రారంభించి వేట విరామ సమయంలో మత్స్యకారులకు ఆర్థికసాయాన్ని రూ.10 వేల నుండి రూ.20 వేలకు పెంచి విడుదల చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. ఈపథకం ద్వారా 1,29,178 మత్స్య కార కుటుంబాలకు లబ్ధిచేకూరుతుందని మంత్రి పేర్కొన్నారు. సముద్రంలో వేట నిషేధ సమయంలో మత్స్యకారులు ఇబ్బందులు పడకుండా ఆర్థికసాయం చేయాలని తమ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. గత పాలకులు ఫిష్ ఆంధ్ర పేరుతో రూ.300 కోట్లు ఖర్చుపెట్టామన్నారు. ఒక్క మత్స్యకారుని కుటుంబమైనా బాగుపడిందా అని ఆయన ప్రశ్నించారు. 2014లో తొలిసారిగా తెలుగుదేశం ప్రభుత్వమే వేట నిషేధ సమయంలో మత్స్యకార కుటుంబాలకు భృతిని ప్రవేశపెట్టిందని కూటమి ప్రభుత్వం రాకతో మత్స్యకారుల దశ మారిందని తెలిపారు. 2014-2019 మధ్య మత్స్యకారుల సంక్షేమం కోసం రూ.788 కోట్లు పెట్టినట్లు తెలిపారు. రాష్ట్రంలో 68,396 మంది మత్స్యకారులకు నెల నెల పెన్షన్లు అందిస్తున్నామని మత్స్యకారులు చేపలవేట సమయంలో మరణిస్తే రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తున్నామన్నారు. అంతేకాకుండా వేటకు వెళ్లె బోట్లకు లీటర్ డీజిల్‌పై రూ.9లు సబ్సిడీ ఇస్తున్నట్లు తెలిపారు. చేపల ఎగుమతుల్లో మన రాష్ట్రం ముందువరుసలో ఉందన్నారు. రాష్ట్రంలో 555 మత్స్యకార గ్రామాలు ఉన్నాయని దేశంలో ఉత్పత్తి అయ్యే మత్స్ య సంపదలో 29 శాతం మన రా ష్ట్రం నుంచే ఉంటుందన్నారు. మత్స్య ఉత్పత్తుల ద్వారా 16.50 లక్షల మందికి ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. చేపల పెంపకం వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయని ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే చేపలు తినాలని మంత్రి పేర్కొన్నారు.

## కార్డెన్‌సెర్చ్‌లో 20లీటర్ల నాటుసారా సీజ్

: ఆత్మకూరు డిఎస్పీ ఆదేశాలతో దాడులు

: గ్రామీణ ప్రాంతాలలో బెల్టుషాప్‌లు, నాటుసారా విక్రయాలు జరిపితే కేసులు ఆత్మకూరు అర్బన్ సిఐ రాము



**ఆత్మకూరు, ఏప్రిల్27, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్‌సింగ్ రాణా ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్ ఆదేశాలతో ఆదివారం పట్టణం లోని ఎబిఎం పాలెం, రంగమహల్, కొత్తపల్లి రస్తా, కొట్టాలచెరువుతో పాటు పలు గ్రామాలలో బెల్టుషాప్‌లు, నాటుసారా అక్రమ వ్యాపారాలపై కార్డెన్ సెర్చ్ నిర్వహించడం జరిగిందని ఆత్మకూరు సిఐ రాము విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్డెన్‌సెర్చ్‌లో భాగంగా ఎబిఎం పాలెంలో పీట్ల లక్ష్మమ్మ అనే మహిళ వద్ద 20లీటర్ల నాటుసారాను సీజ్ చేసి ఆమెపై కేసు నమోదు చేసిన్నట్లు తెలిపారు. బెల్టుషాప్‌లు అక్రమంగా విక్రయాలు జరిగితే కఠినమైన చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్డెన్ సెర్చ్‌లో ఇళ్ళలో సోదాలు జరపగా మద్యం సీసాలు దొరకలేదని వివరించారు. నాటుసారా బెల్టుషాప్‌లు నిర్వహిస్తే పోలీసుశాక ఆద్వర్యంలో కేసులు నమోదు చేసి శిక్ష తప్పదని సిఐ రాము తెలిపారు. ఈ దాడులో పోలీసు సిబ్బంది రాజశేఖర్ నాయక్, రవికుమార్, మహిళ పోలీసులు, హోంగార్డులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడావకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

## : జిల్లా ప్రిన్సిపల్ అండ్ సెషన్స్ జడ్జి కబర్ధి



**కర్నూలు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త. :** క్రీడాకారులు కొత్తగా నిర్మించిన రాయల స్పోర్ట్స్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రిన్సి పల్ అండ్ సెషన్స్ జడ్జి కబర్ధి పేర్కొన్నారు. ఆదివారం మిలిటరీ కాలనీ సమీపంలో రాయల స్పోర్ట్స్ క ను జిల్లా ప్రిన్సి పల్ అండ్ సెషన్స్ జడ్జి కబర్ధి, తెలంగాణ రాష్ట్రం లోని మేడ్చల్ జిల్లా ప్రిన్సి పల్ అండ్ సెషన్స్ జడ్జి శ్రీదేవి, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రిన్సి పల్ అండ్ సెషన్స్ జడ్జి మాట్లాడుతూ రాయల స్పోర్ట్స్ ను కర్నూలు లో ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాయల స్పోర్ట్స్ ను రాయల్ గా నడిపించాలని, జిల్లాలోని క్రికెట్ క్రీడాకారులు దీనిని సద్వినియోగం చేసుకావాలన్నారు. క్రీడాకారులు నైపుణ్యాన్ని పెంచుకోవడానికి ఇది ఒక మంచి అవకాశం అని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్రికెట్ ఆటలో బాగా రాణించి కర్నూలు జిల్లాకు మంచి పేరు తేవాలని జడ్జి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ పై.రంజిత్ బాషా మాట్లాడుతూ జిల్లాలో ఈరోజు రాయల స్పోర్ట్స్ క్రికెట్ గ్రౌండ్ ను ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. క్రీడాకారులు ఈ స్టేడియం ను వినియోగించుకొని, మంచి నైపుణ్యం సాధించి, క్రికెట్లో రాణించాలన్నారు. ఈ కాంప్లెక్స్ లో స్విమ్మింగ్ పూల్ కూడా నిర్మించి, ఒక స్పోర్ట్స్ కాంప్లెక్స్ గా తయారవ్వడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో ఈ రాయల స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడం వలన క్రికెట్ క్రీడాకారులకు మంచి అవకాశం అని, క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్రికెట్ గేమ్స్ నందు మంచి నైపుణ్యం సంపాదించుకోవాలని ఎస్పీ క్రీడాకారులకు సూచించారు. ఉత్సాహంగా క్రికెట్ ఆడిన కలెక్టర్, ఎస్పీ రాయల స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను ప్రారంభించిన అనంతరం, కలెక్టర్, ఎస్పీ క్రికెట్ ఆడారు. ఇరు జట్లకు నాయకత్వం వహించి ఉత్సాహంగా క్రికెట్ ఆడి యువతలో స్ఫూర్తి నింపారు.. క్రికెట్ క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ ఆర్డిఓ సందీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, డిఎస్ డివో భూపతి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, లాయర్లు, తదితరులు పాల్గొన్నారు.



## అయ్యాబాబోయ్ ఎండ.. చెట్లేమాకు అండ..!



**రుద్రవరం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త** రైతులు ధాన్యాని ్న ఆరబోసు కుంటూ ఎండ తీవ్రతకు తట్టుకోలేక అయ్యా బాబోయ్ ఎండ అని చెట్లేమాకు అండ అని ఎండవేడిమికి తట్టుకోలేక చెట్లక్రిందకు చేరుకుని హమ్మయ్య అని సేద తీరుతున్నారు. ఆరుగాలం శ్రమించి కోతకోసిన పంటను ఆరబెట్టుకునేందుకు రైతులు ఎండతీవ్రతకు తీవ్ర ఇబ ్బందులు పడుతూ తమ ధాన్యాన్ని ఆరబెట్టుకోవాల్సి న పరిస్థితి ఏర్పడింది. దీనికి తోడు అకాలవర్షాల భయం రైతులకు వెంటాడుతున్నది. ఇటీవల అకాలవర్షంతో ధాన్యాన్ని ఆరబెట్టుకున్న రైతులు నష్టపోవడంతో ఊహించిన విధంగ వర్షం వస్తే పరిస్థితి ఏమిటనేద రైతులు భయపడుతున్నార. అధికారులు సూచించిన మేరకు ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి మానుగా చేస్తే భవిష్యత్ తరాల మనుగడకు దోహదపడతాయని రైతులు పేర్కొంటున్నారు.ఇదిలా ఉండగా పశువుల కాపరులు సైతం ఎండలో తీవ్ర ఇబ్బందులు పడుతూ చెట్లేమాకు రక్షణ అని సేదుతీరుతున్నామని అంటున్నారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



**సిబెళగల్, ఏప్రిల్27, ప్రభాతవార్త:** మండలంలోని బురాన్‌దొడ్డి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి విద్యుత్ షాక్‌తో మృతి చెందిన సంఘటన చోటు చేసు కుంది. వివరాల మేరకు సిబెళగల్ పట్టణంలోని ఓ బండల ఫ్యాక్టరీలో కూలీగా పనిచేస్తున్న బోయ కాలప్ప(52) రోజు మాదిరిగానే ఆదివారం కూడా పని చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తూ విద్యుత్ వైర్ తగిలి షాక్‌కు గురై అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య లక్ష్మీదేవితోపాటు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. కుటుంబ పెద్ద మృతి చెందడంతో భార్యతోపాటు పిల్లలు శోకసంద్రంలో మునిగిపోయారు. కాలప్ప మృతితో తమకు జీవనం కష్టంగా అవుతుందని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని మృతుడి కుటుంబ సభ్యులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. కాగా మృతదేహాన్ని పోస్టుమార ్టం నిమిత్తం కోడుమూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు మృతుడి భార్య లక్ష్మీదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఉరుములు మెరుపులతో కురిసిన వర్షం



**అవుకు, ఏప్రిల్27, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఆదివారం సాయంత్రం వర్షం కురిసింది. అవుకులో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడింది. జిల్లాలో కొన్ని రోజులుగా ఎండ తీవ్రతకు అల్లాడిన ప్రజలు సాయంత్రం కురిసిన వర్షంతో కాస్త ఉపశమనం పొందారు. కర్నూలు జిల్లాలోను పలు చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. పట్టణంలోని రోడ్లన్నీ జలమయమయ్యాయి. భారీ ఈదురు గాలులకు వరి తదితర పంటలు నేలకొరిగాయి. పంట చేతికి వచ్చే సమయంలో అకాల వర్షం తీవ్ర నష్టం కలిగించిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

## నంద్యాల పట్టణంలోని దేవనగర్‌లో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్



**నంద్యాల, ఏప్రిల్ 27, ప్రభాతవార్త ప్రతినిధి** నంద్యాల జిల్లా ఎస్పి అధిరాజ్‌రాణాసింగ్ ఆదేశాలమేరకు నంద్యాల సబ్‌డివిజన్ ఎఎస్పి జావళిఆల్ఫోన్ సూచనల మేరకు నంద్యాల త్రీటౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో దేవనగర్, నాగులకట్ట, దేవనగర్ పార్క్, నూరానిమసీదుసెంటర్ ప్రాంతాల్లో ఆదివారం తెల్లవారు ఝామున కార్డెన్‌సెర్చ్ ఆపరేసన్ నిర్వహించారు.అనంతరం అనుమాని తులు, నేరచరిత్ర కలిగిన వారు, రౌడీషీటర్లు ఏదైనా నేరాలలో పాల్గొంటున్నారనే అనుమానంతో వారి వేలిముద్రలను మొబైల్ సిస్టం చెక్ డివైస్ ద్వారా పరిశీలించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించి నేరాలలో పాల్గొన్న చట్టవ్యతిరేక కార్యకలాపాలు అంటే గంజాయి, అక్రమమద్యం, జూదం, నాటుసారా, మట్కా మొదలగువాటికి సంబ ంధించి కార్యక్రమాల్లో పాల్గొంటే చట్టప్రకారం చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ సుధాకరరెడ్డి, టుటౌన్ ఇన్‌స్పెక్టర్ ఇస్మాయిల్, త్రిటౌన్ ఇన్‌స్పెక్టర్ కంబగిరిరాముడు, సబ్‌ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.